TG/2025/0205/5044/1287

ప్రజల సమస్యలపై

# గాండీవం

www.epaper.gandeevam.com

సమగ్ర తెలుగువార్తా దినపత్రిక

సంపుటి:01 సంచిక :68 ఎడిటర్ : ఎ.టి.రాజారావు 12 శనివారం ఏప్రిల్ 2025 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Sanga Reddy, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, Khareem Nagar, Khammam



## 400 ఎకరాలు పక్కాగా అటవీ భూములే

### కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు

- ఆర్థిక నేరానికి తెరలేపిన రేవంత్ ప్రభుత్వం
- దానిపై రుణాలు ఎలా తెచ్చరో చెప్పాలి
- దీనిపై సిబిఐ విచారణ జరగాల్సిందే
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ డిమాండ

హైదరాబాద్,ఏప్రిల్11 గాండీవం:

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం, విధ్వంసం, దృష్టి మళ్లించడం అనే 3డీ మంత్రంతో పాలన చేస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం ఆర్థిక నేరానికి తెరలేపిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు జరుగు తున్నాయని చెప్పారు. కంచ గచ్చిబౌలిలో జరిగిన పర్యావరణ విధ్వంసాన్ని చూసి దేశం మొత్తం విస్తుపోయిందన్నారు. ఆ 400 ఎకరాలు అటవీ భూమేనని, సుప్రీంకోర్టు తీర్పుల ఆధారంగా ఆ విషయాన్ని చెబుతున్నానని స్పష్టం చేశారు. హెచ్‌సీయూ భూముల వెనుక 10 వేల కోట్ల ఆర్థిక కుంభకోణం ఉందన్నారు. కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ ఆరోపించారు. మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి అన్నీ తెలిసే భారీ ఆర్థిక నేరానికి పాల్పడ్డారని మండిపడ్డారు.

మిగతా 2 లో



## ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో విస్తరణ

### ఇందుకు అనుగుణంగా డిపిఆర్ సిద్ధం చేయాలి అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్,ఏప్రిల్11 గాండీవం:

ఫ్యూచర్ సిటీ వరకు మెట్రోను విస్తరించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అందుకు అవసరమైన తుది ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మెట్రో విస్తరణపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సీఎంతో పాటు సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

మిగతా 2 లో

TSTET Telangana State Teacher Eligibility Test

## టెట్ షెడ్యూల్ విడుదల

### జూన్ 15 నుంచి 30 వరకు టెట్ పరీక్షలు

హైదరాబాద్,ఏప్రిల్11 గాండీవం:

తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష షెడ్యూల్ విడుదలైంది. జూన్ 15 నుంచి 30 వరకు టెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది.

మిగతా 2 లో

## పదేళ్లలో తెలంగాణను లూటీ చేసిన కెసిఆర్ కుటుంబం

### ఫార్ములా రేస్ కేసులో కెటిఆర్ అరెస్ట్ కాక తప్పదు

- కెసిఆర్ కుటుంబ దోపిడీపై సిబిఐ విచారణ జరపాలి
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్




హైదరాబాద్,ఏప్రిల్11 గాండీవం:

ఫార్ములా ఈ రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏదో ఒక రోజు అరెస్ట్ కాక తప్పదని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

మిగతా 2 లో

## భారత్,చైనా సుంకాల గొడవ

### భారత్ అప్రమత్తంగానే ఉందన్న జైశంకర్



న్యూఢిల్లీ,ఏప్రిల్11 గాండీవం:

అగ్రరాజ్యం అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతుంది. దీంతో ప్రపంచం తీవ్ర గందరగోళానికి గురైతుంది. ఇక, ఈ వివాదంపై న్యూఢిల్లీలో జరిగిన కార్నెగీ ఇండియా గ్లోబల్ టెక్నాలజీ సమ్మిట్‌లో భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ మాట్లాడుతూ.. భారతదేశం తన ప్రయోజనాలను కాపాడుకోవడానికి సిద్ధంగా ఉందని అన్నారు. రెండు అతి పెద్ద ప్రపంచ ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య పరంగా నువ్వానేనా అన్నట్లుగా సుంకాల యుద్ధం సాగుతోందన్నారు. జనవరి 20వ తేదీన డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా అధికారం చేపట్టిన వెంటనే ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం వాషింగ్టన్‌తో చర్చలను వేగవంతం చేశామని కేంద్రమంత్రి జైశంకర్ అన్నారు.

మిగతా 2 లో

## తమిళనాట మళ్లీ ఎన్నికల పొత్తులు

### రానున్న ఎన్నికల్లో అన్నాడిఎంకె-బిజెపిల ఉమ్మడి పోరు

కేంద్రహోంమంత్రి అమిత్ షా ప్రకటన



చెన్నై,ఏప్రిల్11 గాండీవం:

మరోమారు తమిళనాట అన్నాడిఎంకె, బిజెపిల మధ్య పొత్తు కుదరింది. ముందు అనుకున్నట్లుగా బిజెపి అధ్యక్షుడు అన్ఆమలై తప్పుకోవడం..పొత్తు కుదరడం చకచకా సాగాయి.

మిగతా 2 లో

## ప్రజల సంక్షేమానికి అంకితమైన ఇందిరమ్మ ప్రభుత్వం

### ప్రగతి భవన్‌ను జ్యోతి రావు పూలే భవనంగా మార్చాం

- అంబేద్కర్ జయంతి రోజు భూభారతి ప్రజలకు అంకితం
- రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి




రాజన్నసిరిసిల్ల,ఏప్రిల్11 గాండీవం:

మిగతా 2 లో

## ప్రతి ఒక్క పౌరుడి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నాం

### వారణాసిలో రూ.3,880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ప్రధాని



- అభివృద్ధి..వారసత్వం లక్ష్యంగా పయనం
- 2036 ఒలంపిక్స్ కోసం భారత్యత్నం
- విపక్షాలది కుటుంబ రాజకీయం
- వారికి అభివృద్ధి కన్నా స్వప్రయోజనాలే ముఖ్యం
- వారణాసిలో పలు అభివృద్ధి పనులకు మోడీ శ్రీకారం
- ఇటీవలి అత్యాచార ఘటనపై అధికారులతో ఆరా

మిగతా 2 లో

ప్రజల సమస్యలపై గాండీవం

# సంపాదకీయం

## కుట్రదారులను పట్టుకోవాల్సిందే !

2008 ముంబయి దాడుల కుట్రల వెనక ఎవరెవరు ఉన్నారన్నది బయటకు రావాల్సి ఉంది. ఈ కేసులో పాకిస్థాన్ ప్రమేం ఉన్నట్లు భారత్ గట్టి ఆధారాలు సేకరించినా పాక్ తోసిపుచ్చింది. అయితే ప్రపంచం ముందు పాక్‌ను దోషిగా నిలబెట్టడంలో భారత్ విజయం సాధించింది. కసబ్ తదితరులను ఉరితీసాక కూడా పాక్ ఉగ్రవాదాన్ని ఎప్పటికప్పుడు ప్రపంచ వేదికలపై భారత్ ఎండగడుతూనే ఉంది. ఇదే క్రమంలో పాక్‌కు కూడా గట్టిగా బుద్ధి చెప్పేలా చర్యలు తీసుకునేందుకు వెనకాడడం లేదు. గతంలో పాలకులు పాక్ పట్ల నిర్లిప్తంగా వ్యవహరించారు. ఎన్నిమార్లు అవకాశాలు వచ్చినా వదిలేశారు. అవే ఇప్పుడు మనకు శాపంగా మారాయి. పాక్‌తో యుద్ధం, బంగ్లాదేశ్ విముక్తి తదితర సందర్భాల్లో పాక్‌ను తుదముట్టించివుంటే ఇవాళ ఈ దుర్గతి పట్టేది కాదు. తాజాగా ఇప్పుడు తహవ్వుర్ రాణాను రప్పించడంలో భారత్ కృషి మరువలేనిది. ఇదే సందర్భంలో రాణా నుంచి వివరాలు సేకరిస్తే..ముంబై దాడుల వెనక ఉన్న పెద్ద తలకాయల పేర్లు బయటపడగలవు. అయితే రాణా అంత సులువుగా బయటపడతాడని అనుకోవడానికి లేదు. ఇకపోతే భారత్ పట్ల నరనరాన వ్యతిరేకతను నింపుకున్న రాణా ముంబై దాడుల కోసం ఎంతగా తెగించాడన్నది ప్రపంచ దేశాలతో పాటు పాక్‌కు కూడా అర్థం అయివుంటుంది. ముంబై దాడుల వెనక ఉగ్రవాదులుగా మారిన ఇద్దరు స్కూల్ ఫ్రెండ్స్ మాస్టర్ మైండ్స్‌గా వ్యవహరించారు. 166 మంది ప్రాణాలు పొట్టన పెట్టుకొన్నారు. అమెరికా చట్టాల్లోని లొసుగుల్ని వాడుకొని భారత్‌కు దొరక్కుండా తప్పించుకోవాలని విశ్వప్రయత్నం చేశారు. చివరికి ఒకరిని జాతీయ దర్యాప్తు సంస్థ భారత్‌కు తీసుకొచ్చింది. మరొకరు అమెరికా జైల్లోనే ఇప్పటికీ ఉన్నాడు. వారిద్దరే తహవ్వుర్ రాణా, డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ. వీరిద్దరి వయస్సు 64 ఏళ్లు. వీరిని గుర్తించి ఇరికించడం లో ఎన్ఐఎ తీవ్రంగా కృషి చేసింది. వీరిద్దరూ పాక్‌లోని హసన్‌అబ్దుల్‌లోని సైనిక అకాడమీ అయిన క్యాడెట్ కాలేజ్ (సీసీహెచ్)లో చదువుకున్నప్పటి నుంచి మిత్రులు కావడం, తరవాత ఉగ్రవాదులు గా మారడం గమనించాలి. ఇక్కడ బోర్డింగ్ స్కూల్, కాలేజ్ నిర్వహిస్తున్నందున వీరిద్దరూ ఇక్కడ చేరారు. తరవాత మిత్రులుగా మారారు. 8వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటాయి. వివిధ రకాల పరీక్షలు నిర్వహించి వీటిలోకి ఎంపిక చేస్తారు. డేవిడ్ హెడ్లీ పాకిస్థానీ దౌత్యవేత్త, బ్రాడ్‌కాస్టర్ అయిన దావూద్ సయ్యద్ గిలానీ, ఓ అమెరికా జాతీయురాలికి పుట్టాడు. ఆ తర్వాత గిలానీ కుటుంబం పాక్‌కు వలస వెళ్లింది. అక్కడే హెడ్లీ సీసీహెచ్‌లో చేరాడు. ఇక తహవ్వుర్ రాణా 1961లో ఓ హైస్కూల్ ప్రిన్సిపల్ కుటుంబంలో జన్మించాడు. ఇతడూ సీసీహెచ్‌లోనే చేరాడు. అక్కడే తొలిసారి హెడ్లీ-రాణా మిత్రులుగా మారారు. అక్కడి నుంచే వారి ఉగ్రరచనలకు బీజం పడిందని చెప్పాలి. ఆ తర్వాత కాలంలో హెడ్లీ తల్లితో కలిసి అమెరికా లోని ఫిలడెల్ఫియాకు వెళ్లిపోయాడు. అక్కడ అతడు మాదక ద్రవ్యాల వ్యాపారం, కీలక సమాచారాన్ని ఏజెన్సీలకు విక్రయించేవాడు. పాక్‌లో లష్కరే, సైన్యానికి, ఇటు- అమెరికాలోని సీఐఏకు ఇన్ఫర్మేషన్ చేరవేసేవాడు. మరోవైపు రాణా పాక్ ఆర్మీ మెడికల్ కోర్‌లో కెప్టెన్ హోదాలో పని చేశాడు. 1997లో ఆర్మీని వదిలేసి.. భార్యతో కలిసి కెనడాకు వలసవెళ్లి 2001 నాటికి పౌరసత్వం సంపాదించాడు. టొరెంటోలో 'ఫస్ట్ వరల్డ్ ఇమిగ్రేషన్ సర్వీస్' పేరిట ఓ సంస్థను స్థాపించాడు. ఆ తర్వాత దాని కార్యాలయాలను చికాగో, న్యూయార్క్‌ల్లోను తెరిచాడు. ఈ కంపెనీ ముసుగులోనే అతడు ముంబయి దాడులకు కుట్రను అమలు చేశాడని బహిర్గతం అయ్యింది. 2006 నుంచి ముంబయి దాడులకు కుట్ర రచన మొదలైంది. ఇవన్నీ కూడా ఎన్ఐఎ సేకరించగలిగింది. అదే ఏడాది హెడ్లీ తొలిసారి ముంబయిని సందర్శించాడు. అప్పుడు మెస్సర్స్ ఇమిగ్రేషన్ లా సెంటర్ పేరిట ఓ కార్యాలయం ఏర్పాటుకు ఆర్‌బీఐకు పత్రాలు సమర్పించాడు. వీటిపై రేమాండ్ జోసఫ్ శాండర్స్ అనే వ్యక్తి సంతకాలున్నాయి. ఇది రాణాకు చెందిన ఫస్ట్ వరల్డ్ ఇమిగ్రేషన్‌కు అనుబంధంగా పనిచేసింది. ఇందుకోసం టార్డియో ఏసీ మార్కెట్‌లో ఆఫీస్ స్పేస్ తీసుకొన్నాడు. భారత్ వచ్చినప్పుడు దానిని స్థావరంగా వాడుకొన్నాడు. మొత్తం ముంబయిలో ఎనిమిది సార్లు పర్యటించి రెక్కీలు నిర్వహించాడని ఎన్ఐఎ పసిగట్టింది. దాడులకు రెండు వారాల ముందు రాణా స్వయంగా భారత్‌కు వచ్చాడు. అతడు ఫైవ్‌స్టార్ హోటల్ పొవాయ్‌లో దాదాపు 10 రోజుల పాటు తిష్ఠ వేసి కుట్రలు పన్నాడు. డేవిడ్ హెడ్లీకి అవసరమైన వీసాను రాణానే ఇప్పించినట్లు జాతీయ దర్యాప్తు సంస్థ వెల్లడించింది. ఇందుకోసం అతడి పేరు, తండ్రి వివరాలను తప్పుగా చూపించారు. ముంబయిలో తన ఎనిమిది రెక్కీల సందర్భంగా హెడ్లీ నిరంతరం రాణాతో టచ్‌లో ఉన్నాడు. ఇందుకోసం 231 ఫోన్‌కాల్స్ చేశాడని ఎన్ఐఎ గుర్తించింది. అతడు చేసిన సాయానికి ప్రతిగా..పాక్ ఐఎస్ఐ అధికారులతో మాట్లాడి ఓ డీల్ కుదిర్చాడు. రాణా పాకిస్థాన్‌ను సందర్శించడానికి వీలుగా అతడికి మేజర్ ఇక్బాల్‌ను పరిచయం చేశాడు. దీంతో ఆ మేజర్ రాణాతో మాట్లాడినట్లు తేలింది. భారత్‌లో ఉన్నప్పుడు నేరుగా పాక్‌కు కాల్స్ చేయొద్దని హెడ్లీకి స్పష్టమైన ఆదేశాలున్నాయి. ముంబయి దాడుల తర్వాత కూడా హెడ్లీ-రాణా టచ్‌లో ఉన్నారు. ఇక విజయ వంతంగా ముంబయిలో మారణహోమం సృష్టించినందుకు ఉగ్రవాది లష్కరే సాజిద్‌ను రాణా అభినందిం చాడు. ఈ దాడిలో మరణించిన ఉగ్రవాదులకు పాక్ అత్యున్నత పురస్కారం నిషాన్ ఈ హైదర్ ఇవ్వాలని హెడ్లీ వద్ద రాణా వ్యాఖ్యానించాడు. భారతీయులకు అలా జరగాల్సిందేనని కూడా వ్యాఖ్యానించాడు. 2009 అక్టోబర్ 3న చికాగో అంతర్జాతీయ విమానాశ్రయంలో హెడ్లీని ఎఫ్‌బీఐ అరెస్టు చేయడంతో ఇద్దరి స్నేహం ముగిసింది. అతడు సీఐఏకు పని చేస్తున్నా.. తరచూ పాక్‌కు వెళ్లి రావడంపై అమెరికా నిఘా సంస్థ కన్నేసింది. డెన్మార్క్‌లోని కోపన్‌హెగన్‌లో ఉగ్రదాడికి కుట్ర పన్నుతున్నట్లు అతడిపై అనుమానాలు ఉన్నాయి. అప్పటికే హెడ్లీని తమకు అప్పగించాలని భారత్ అమెరికాను కోరుతోంది. ఆ తర్వాత కొన్ని నెలలకే రాణాను కూడా డెన్మార్క్ కుట్ర కేసులో అరెస్టు చేశారు. ఈ నేరం నిరూపితమైనా.. భారత్‌లో ముంబై దాడుల కుట్ర అభియోగాలు మాత్రం వీగిపోయాయి. ఈ విచారణ సందర్భంగా తనను హెడ్లీ ఇందులోకి లాగాడని రాణా చెప్పాడు. డెన్మార్క్ కుట్ర కేసులో రాణాకు వ్యతిరేకంగా హెడ్లీ కూడా సాక్ష్యం చెప్పడంతో ఈ కేసులో రాణాకు 14 ఏళ్ల జైలు శిక్ష పడింది. అతడు 2020 కొవిడ్ సమయంలో విడుదలయ్యాడు. ఆ మర్నాడే అతడిని అరెస్టు చేయడానికి నేరగాళ్ల అప్పగింత ఒప్పందం మేరకు అమెరికా వారెంటు కోరింది. దాదాపు ఐదేళ్లు వివిధ దశల్లో జరిపిన న్యాయపోరాటం తర్వాత అతడు విచారణను ఎదుర్కోవడానికి భారత్‌కు తీసుకొచ్చారు.మొత్తంగా ఎన్ఐఎ చేసిన కృషి సాహససోపేత మైనదని చెప్పాలి. ఇది ఓ అరకంగా అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్టను పెంచేదే. రాణ నోరు మెదిపితేనే విషయాలు, వివరాలు బయటకు వస్తాయి. అప్పుడే మనకు విజయం దక్కుతుంది.

## టెట్ షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి

ఈ పరీక్షకు సంబంధించిన పూర్తి వివరాలు ఏప్రిల్ 15 నుంచి అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపింది. తెలంగాణలో ఏడాదిలో రెండుసార్లు టెట్ పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని గతేడాది జులైలో ప్రకటించింది. ఇందులో భాగంగా గతేడాది డిసెంబర్‌లో టెట్ నోటిఫికేషన్ ఇచ్చిన ప్రభుత్వం.. ఈ ఏడాది జనవరిలో పరీక్షలు నిర్వహించింది. జనవరిలో జరిగిన ఉపాధ్యాయ అర్హత పరీక్షకు 2.75లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. దాదాపు 2లక్షల మందికి పైగా హాజరయ్యారు.

## 400 ఎకరాలు పక్కాగా అటవీ భూములే

మొదటిపేజీ తరువాయి

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఒక బీజేపీ ఎంపీ సహకారంతో ఈ స్కామ్ చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో ట్రస్ట్ ఎడ్వైజర్స్ ఇన్వెస్ట్మెంట్ అనే కంపెనీ రేవంత్ రెడ్డికి బ్రోకరిజం చేసిందన్నారు. అందుకు గాను .. సదరు కంపెనీకి రూ.170 కోట్లు లంచం ఇచ్చారన్నారు. సుప్రీంకోర్టు తీర్పులు, ఆర్బీఐ గైడ్‌లైన్సులను తుంగలో తొక్కారని చెప్పారు. అటవీ భూమిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తాకట్టు పెట్టిందన్నారు. అటవీ భూమిని తాకట్టు పెట్టడం, అమ్మే అధికారం ప్రభుత్వానికి కూడా లేదన్నారు. వాల్టా, ఫారెస్టు చట్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఉల్లంఘించింది. బీజేపీ ఎంపీ సారథ్యంలోనే బ్రోకరేట్ కంపెనీ తీసుకొచ్చారు. ఆ ఎంపీకి రేవంత్ అనుచితి లబ్ధి చేకూరుస్తున్నారు. త్వరలోనే ఆ బీజేపీ ఎంపీ ఎవరో చెబుతానన్నారు. ఈ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థలకు లేఖ రాస్తున్నట్లు వెల్లడించారు. కేంద్రం, ఆర్బీఐ, సీబీఐ, సెబీ, ఎస్ఎఫ్ఐవో దర్యాప్తు చేయాలని కోరుతున్నాం. 400 ఎకరాలకు టీ-జీఐఐసీకి యజమాని కాదు. తమది కాని భూమిని టీ-జీఐఐసీ తాకట్టు- పెట్టింది. మోసపూరిత భూమిని తాకట్టు పెట్టుకుని బ్యాంకు రుణం ఇచ్చింది. 400 ఎకరాల భూమి విలువ రూ.5,239 కోట్లు- అని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ చెబుతున్నది. అదే భూమి విలువ రూ.30 వేల కోట్లు- అని రెవెన్యూ శాఖ చెప్పింది. లేని భూమి ఉన్నట్లు చూపి లోన్ తీసుకోవాలని చూశారు. భయంకరమైన ఆర్థిక దోపిడీకి రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారు. తమది కాని భూమిని టీ-జీఐఐసీ ఎలా తాకట్టు పెడ్తుందని కెటిఆర్ ప్రశ్నించారు. ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థికమంత్రికి తెలియకుండా ఈ వ్యవహారం జరిగిందన్నారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే వెంటేనే సీవీసీ, సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కేంద్రం స్పందించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య ఒప్పందం ఉన్నట్లే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఆర్బీఐ నిబంధనలు పాటించకుండా.. 10వేల కోట్లు తెచ్చారన్నారు. లిటిగేషన్ భూమికి ఐసీఐసీఐ బ్యాంకు ఎలా లోన్ ఇచ్చిందని ప్రశ్నించారు. ఫీల్డ్ విజిట్ చేయకుండానే బ్రోకర్ ఆధారంగా బ్యాంక్ ప్రభుత్వానికి రుణం ఇచ్చిందని కేటీఆర్ పేర్కొన్నారు.

## భారత్,చైనా సుంకాల గొడవ

మొదటిపేజీ తరువాయి

కానీ, ట్రంప్ తన మొదటి పదవీకాలం సమయంలో వాణిజ్య ఒప్పందం కార్యరూపం దాల్చక పోవడంతో ఇండో- అమెరికా వాణిజ్య విధానంపై తీవ్రమవుతున్న అనిశ్చితి నెలకొందన్నారు. కాగా, ఇప్పుడు మాత్రం ఆ ఒప్పందాన్ని ఖరారు చేయడానికి ప్రయత్నిస్తోందని తేల్చి చెప్పారు. అయితే, ప్రస్తుతం అమెరికాలో ఆందోళనకర వాతావరణం నెలకొనడంతో.. చర్చల్లో వేగం తగ్గిపోయిందన్నారు. అయితే, యుఎస్-చైనా మధ్య సంబంధాలు చాలా భిన్నంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఇక, 1947లో భారత్ కి స్వాతంత్యం÷-ర వచ్చిన తర్వాత అమెరికా- చైనా మధ్య తీవ్రమైన పోటీ- ఉండేది.. ఆ పోటీ-లో మేము చిక్కుకు పోయామన్నారు.. కాగా, ఇరు దేశాల మధ్య కొనసాగుతున్నది వాణిజ్యం, రాజకీయం, రక్షణ సమస్య కాదు.. ఇది చాలా సున్నితమైన అంశమని భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ వెల్లడించారు.

## ప్రతి ఒక్క పౌరుడి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నాం

మొదటిపేజీ తరువాయి

వారణాసి,ఏప్రిల్11 గాండీవం:

భారత్ అభివృద్ధి, వారసత్వం అనే రెండింటితో ముందుకువెళ్తోందని ప్రధాని మోడీ అన్నారు. 2036లో నిర్వహించనున్న ఒలింపిక్స్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వాలని అనుకుంటుందని.. అందుకు అనుమతి తీసుకోవడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. తన సొంత నియోజకవర్గమైన కాశీ ఎప్పటికీ తనదేనని.. తాను కాశీకి చెందినవాడినని మోదీ పేర్కొన్నారు.శుక్రవారం ఆయన తన సొంత నియోజకవర్గం వారణాసిలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అలాగే ప్రధాని నరేంద్ర మోదీ మరోమారు ప్రతిపక్షాలపై విరుచుకు పడ్డారు. ప్రతిపక్ష పార్టీలు అధికార కాంక్షతో కుటుంబ ప్రయోజనాలపై మాత్రమే దృష్టి సారిస్తున్నాయని విమర్శించారు. కానీ తమ పార్టీ ఎటువంటి పదవీ కాంక్ష లేకుండా సమ్మిళిత అభివృద్ధి ఇతివృత్తంగా ముందుకుసాగుతోందని అన్నారు. ఎన్డీఏ కూటమి నేతలంతా ప్రతి ఒక్క పౌరుడి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. పులే దంపతులను ఆదర్శంగా తీసుకొని తాము మహిళల విద్య, అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. వారణాసిలో రూ.3,880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ప్రధాని అక్కడి వారినుద్దేశించి ప్రసంగించారు. ప్రతిపక్షాలు 'పరివార్ కా సాథ్ పరివార్ కా వికాస్' అనే విధానాన్ని అనుసరిస్తాయని ప్రధాని పేర్కొన్నారు. కానీ దానికి విరుద్ధంగా తామెప్పుడూ 'సబ్‌కా సాథ్..సబ్‌కా వికాస్' నినాదంతో ముందుకువెళ్తామన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన ప్రాజెక్టుల్లో కూడా గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేశామని అన్నారు. వాటిలో 130 తాగునీటి ప్రాజెక్టులు, నాలుగు గ్రామీణ రోడ్లు, 100 కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు, 356 గ్రంథాలయాలు, పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నాయని ప్రధాని తెలిపారు. గతంలో పూర్వాంచల్‌లో ఆరోగ్య సౌకర్యాలు తక్కువగా ఉండేవని, కానీ నేడు కాశీ పూర్వాంచల్‌కు ఆరోగ్య రాజధానిగా మారుతోందని ప్రధాని అన్నారు. 70 ఏళ్లు దాటిన ముగ్గురు లబ్ధిదారులకు ఆయుష్మాన్ కార్డులను అందజేశారు. ఇదిలావుంటే వారణాసిలో చోటుచేసుకున్న దారుణ సామూహిక అత్యాచార ఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది. 6 రోజుల్లో 23 మంది వ్యక్తులు.. 19 ఏళ్ల యువతిపై అత్యాచారానికి పాల్పడిన అమానవీయ ఘటన ఇటీవల వెలుగుచూసిన సంగతి తెలిసిందే. ఇది ప్రధాని మోదీ దృష్టికి చేరడంతో ఆయన ఆరా తీశారు. శుక్రవారం వారణాసి కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మోదీ వారణాసిలో పర్యటించిన సందర్భంగా ఇటీవల జరిగిన అత్యాచార ఘటన గురించి జిల్లా మేజిస్ట్రేట్, పోలీస్ కమిషనర్, డివిజినల్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. మార్చి 29వ తేదీన బాధిత యువతి కొంతమంది స్నేహితులతో కలిసి బయటకు వెళ్లింది. ఆమె తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో సామూహిక అత్యాచారం గురించి వెలుగులోకి వచ్చింది. పోలీసులకు ఆ యువతి వెల్లడించిన వివరాల ప్రకారం.. కొందరు యువకులు తనను పలు హోటళ్లకు, హుక్కా బార్లకు తిప్పుతూ అత్యాచారానికి పాల్పడ్డారని చెప్పింది. దర్యాప్తు జరిపిన పోలీసులు తొమ్మిది మందిని అరెస్టు చేశారు. కోర్టు వారిని జ్యుడీషియల్ కస్టడీకి పంపింది.

## ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో విస్తరణ

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనల పురోగతిని ముఖ్యమంత్రి ఆరా తీశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రావాల్సి ఉందని, ఇప్పటికే ఢిల్లీలో అధికారులను కలిసి సంప్రదింపులు జరిపినట్లు- అధికారులు వివరించారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించి నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు (36.8 కి.మీ.),రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), ఎంజీబీఎస్- చాంద్రాయణ గుట్ట (7.5 కి.మీ.), మియాపూర్-పటాన్‌చెరు (13.4 కి.మీ.), ఎల్‌బీ నగర్-హయత్ నగర్ (7.1 కి.మీ.) మొత్తం 76.4 కి.మీ.ల విస్తరణకు రూ.24269 కోట్ల అంచనాలతో డీపీఆర్‌ను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపించింది. కేంద్రంతో పాటు- రాష్ట్ర ప్రభుత్వం చెరిసగం నిధులు భరించేలా జాయింట్ వెంచర్‌గా ఈ ప్రాజెక్టు చేపట్టేలా ప్రతిపాదనలు తయారు చేసింది. కేంద్రం నుంచి అనుమతులు సాధించేందుకు నిరంతరం ప్రయత్నించాలని, అనుమతులు రాగానే పనులు ప్రారంభించేందుకు సన్నద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్ డెవెలప్మెంట్ యూనివర్సిటీ వరకు 40 కిలోమీటర్ల మేరకు మెట్రో విస్తరించేందుకు కొత్త ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. దాదాపు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో ఫ్యూచర్ సిటీ- అభివృద్ధి చెందుతుందని, భవిష్యత్తు నగర విస్తరణ అవసరాల దృష్ట్యా మెట్రోను మీర్ఖాన్‌పేట వరకు పొడిగించాలని చెప్పారు. అందుకు అవసరమయ్యే అంచనాలతో డీపీఆర్ తయారు చేసి కేంద్రానికి పంపించాలని సూచించారు. హెచ్ఎండీఏతో పాటు ఫ్యూచర్ సిటీ- డెవెలప్యమెంట్‌అథారిటీని ఈ రూట్ మెట్రో విస్తరణలో భాగస్వామ్యులను చేయాలని చెప్పారు.

## పదేళ్లలో తెలంగాణను లూటీ చేసిన కెసిఆర్ కుటుంబం

మొదటిపేజీ తరువాయి

శుక్రవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ దోపిడీని భరించ లేకనే కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు గెలిపించారన్నారు. గత పదేండ్లలో జరిగిన భూ దోపిడీపై విచారణ జరపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తానని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.కేసీఆర్ కుటుంబంపై సీబీఐతో విచారణ జరపాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. హెచ్‌సీయూ అంశానికి కేటీఆర్ అరెస్ట్‌కు లింక్ పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్ మాట్లాడే మాటలకు చిన్న పిల్లలు సైతం నవ్వుకుంటున్నారన్నారు. పదేండ్లలో భూ దోపిడి చర్చకు సిద్ధమా?.. దమ్ము ధైర్యముంటే చర్చకు రండంటూ కేటీఆర్‌కు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా సవాల్ విసిరారు. కరప్షన్‌కి కేరాఫ్ అడ్రస్ కేసీఆర్ కుటుంబమని ఆయన అభివర్ణించారు. లిక్కర్ స్కాం చేసింది కూడా కేసీఆర్ కుటుంబమేనని ఆయన గుర్తు చేశారు. అడ్డమైన వాళ్లు వచ్చి మాట్లాడుతున్నారని.. ఈ మాటలను నమ్మకండంటూ తెలంగాణ ప్రజలకు పీసీసీ చీఫ్ సూచించారు. కేటీఆర్ ఇంతగా దిగజారుతాడా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. చాలా తక్కువ సమయంలో అత్యంత ఎక్కువ ధనం దోపిడి చేసింది కేసీఆర్ కుటుంబమేనని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు. బిల్లీ రావుతో కేటీఆర్ ఒప్పందం చేసుకున్నాడని పేర్కొన్నారు. కేటీఆర్ గుంటూరులో ఏం చదువు నేర్చుకున్నాడో అర్థం కావడం లేదన్నారు. సగం సగం తెలుసుకొని రాజకీయ లబ్ది కోసం కేటీఆర్ మాట్లాడుతారంటూ ఎద్దేవా చేశారు. బీసీ కుల గణన వల్ల బీఆర్ఎస్ పార్టీలో వణుకు పుట్టిందన్నారు. బీఆర్ఎస్ పదేండ్లలో ఎన్నివేల ఎకరాలను కొల్లగొట్టారో తెలియదా? అంటూ ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు.రైతులు బాగు పడుతుంటే కేటీఆర్‌కి కడుపు నొప్పి వస్తోందని ఎద్దేవా చేశారు. ఏఐ టెక్నాలజీతో వీడియోలు చేయించి తప్పుడు సంకేతాలు ప్రజల్లోకి పంపారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. తెలంగాణకి ఉద్యోగాలు రాకూడదా? అంటూ బీఆర్ఎస్ నేతలు సూటిగా ప్రశ్నించారు.

## తమిళనాట వ మళ్లీ ఎన్నికల పొత్తులు

మొదటిపేజీ తరువాయి

వచ్చే ఏడాది జరుగునున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా శుక్రవారంనాడు కీలక ప్రకటన చేశారు. తమిళనాడులో అన్నాడీఎంకే-బీజేపీ కలిసి పోటీ చేయాలని ఇరుపార్టీల నేతలు నిర్ణయించినట్టు ప్రకటించారు. ఈ ఎన్నికల్లో జాతీయ స్థాయిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, రాష్ట్ర స్థాయిలో అన్నాడీఎంకే నేత ఎడప్పాడి కె.పళనిస్వామి నాయకత్వంలో పోటీ- చేయనున్నట్టు- చెప్పారు. అన్నాడీఎంకేతో ఎలాంటా షరతులు, డిమాండ్లు లేకుండానే పొత్తులు కుదుర్చుకున్నట్టు అమిత్‌షా చెప్పారు. అన్నాడీఎంకే అంతర్గత వ్యవహారాల్లో తాము జోక్యం చేసుకోమని, పొత్తుల వల్ల అటు ఎన్డీయేకు, అన్నాడీఎంకే కూడా లబ్ధి చేకూరనుందని తెలిపారు. నియోజకవర్గాల పునర్విజన, నీట్ అంశాలపై అడిగినప్పుడు, అన్నాడీఎంకేతో ఈ అంశాలపై చర్చిస్తామని, అవసరమైతే కనీస ఉమ్మడి ప్రోగ్రాం ఉంటుందని చెప్పారు. డీఎంకే అవినీతి, శాంతిభద్రతల పరిస్థితి, దళిత మహిళలపై అకృత్యాలు వంటి అంశాలపై వచ్చే ఎన్నికల్లో ప్రజలు తీర్పునివ్వనున్నారని అమిత్‌షా

## ప్రజల సంక్షేమానికి అంకితమైన ఇందిరమ్మ ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితమై పనిచేస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి మాట్లాడుతూ ప్రగతి భవన్‌ను జ్యోతి రావు పూలే భవనంగా మార్చిన ఘనత కూడా ఈ ప్రభుత్వానిదేనని అన్నారు. ఇది ప్రజలకు గౌరవం ఇచ్చే ముఖ్యమైన చిహ్నంగా నిలుస్తుందన్నారు.గత ప్రభుత్వ హయాంలో ధరణిలో చోటుచేసుకున్న అవకతవకలన్నీ సరి చేయడం కోసం కొత్త భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని తెలిపారు. ఈ చట్టాన్ని తీసుకురావడమే కాకుండా, మూడు నెలలు కూడా పూర్తవకముందే దానికి సంబంధించిన విధానాలు రూపొందించడంలో ప్రభుత్వం చూపిన వేగాన్ని మంత్రి వివరించారు. అంబేద్కర్ జయంతి రోజున శిల్పారామంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా భూభారతి చట్టాన్ని ప్రజలకు అంకితం చేయనున్నట్లు వెల్లడించారు. పేదవారు సంపాదించిన భూమిపై సంపూర్ణ హక్కులు కల్పించేలా ఈ చట్టాన్ని రూపొందించామని, ఇది చరిత్రలో నిలిచిపోతుందని ఆయన చెప్పారు. గత పదేళ్లలో అనేక భూసంబంధిత ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజల అవసరాల్ని దృష్టిలో పెట్టుకొని ఈ చట్టం రూపొందించబడిందని పేర్కొన్నారు. ఒక్క గజం భూమికి కూడా భద్రత కల్పించేలా భూభారతిలో ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో 8.19 లక్షల కోట్లు- అప్పు చేసి, నాయకులు ఫామ్ హౌస్‌లలో విశ్రాంతి తీసుకున్నారని విమర్శించారు. మరోవైపు, కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ఆర్థిక ఒత్తిళ్ల మధ్య ఉన్నప్పటికీ, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని కొనియాడారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కూడా మంత్రి స్పందించారు. గత ప్రభుత్వంలోనే ప్రాజెక్టు వాస్తవానికి కూలిపోయిందని తెలిపారు. కానీ అయినా ÷ు।శెగశశ రైతులు వర్షాకాలంలో దేశంలో ఎక్కడా లేని విధంగా అధికంగా ధాన్యం ఉత్పత్తి చేయగలిగారని గర్వంగా వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కారణంగా కొన్ని హామీల అమలు ఆలస్యం అవుతున్నా, ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ ప్రతి హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. కేంద్రం, ప్రతిపక్షాల కుట్రలన్నీ కూడా నిజాయితీతో ఎదుర్కొంటూ, ప్రభుత్వం పేదలకు న్యాయం చేస్తుందని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో సాగులో ఉన్న సీతారామ కాలువ పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. పోడు భూముల సమస్యను కూడా ఈ ప్రభుత్వం లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పులుసు బొంత ప్రాజెక్ట్‌కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి కుమార్ రెడ్డి త్వరలో శంకుస్థాపన చేయనున్నారని వెల్లడించారు.

# 607 లబ్ధిదారులకు రూ.6.07 కోట్ల చెక్కుల పంపిణీ






## తులం బంగారానికి మోక్షం ఎప్పుడో చెప్పని కాంగ్రెస్ ప్రభుత్వం

### హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఘాటు విమర్శలు

**హుజురాబాద్, ఏప్రిల్ 11 (గాండీవం తెలుగు దినపత్రిక) :**

హుజురాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన 607 మంది లబ్ధిదారులకు రూ. 6,07,70,412 విలువగల కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను హుజురాబాద్ మండలంలో 167 చెక్కులు, జమ్మికుంట మండలంలో 233 చెక్కులు, వీణవంక మండలంలో 145 చెక్కులు, ఇల్లందకుంట మండలంలో 62 చెక్కులను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,"ఎన్నికల ముందు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, ఇప్పటికీ ఒక్క గ్రామానికైనా ఇచ్చిందా?" అని సూటిగా ప్రశ్నించారు.ప్రజలను మోసం చేస్తూ, అమలు చేయని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం,తులం బంగారానికి మోక్షం ఎప్పుడో చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలే ఈరోజు ప్రజలకు ఊరట ఇస్తున్నాయి.కానీ వాటినే నిలిపివేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై విరోధాన్ని చూపుతోంది.కేసీఆర్ మీద కోపం ఉంటే పథకాల పేర్లు మార్చండి కానీ ప్రజలకు మేలు చేసే పథకాల్ని మాత్రం కొనసాగించండి అని హితవు పలికారు. ఆరోగ్యశ్రీ, కేసీఆర్ కిట్ వంటి జనహిత పథకాలు కూడా నిలిపివేయడం దారుణం అని ఎద్దేవా చేశారు.ప్రజల సంక్షేమాన్ని పక్కన పెట్టి కమిషన్లకు కేంద్రంగా రాష్ట్ర పరిపాలన నడుస్తోందని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పీఎసిఎస్ చైర్మన్ పోనగంటి సంపత్,వీణవంక పీఎస్సిఎస్ చైర్మన్ విజయ్ భాస్కర్,జమ్మికుంట మార్కెట్ చైర్ పర్సన్ స్వప్న సదానందం, తదితరులు పాల్గొన్నారు.లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరై ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థుల ఉద్యోగాల సృష్టికర్తలుగా ఎదగాలి

## - ప్రొ. బాలకిష్టా రెడ్డి

**గాండీవం దినపత్రిక ఏప్రిల్ 11**

విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాల కిష్టారెడ్డి పిలుపునిచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగంలో వార్షిక మేనేజ్మెంట్ ఫీట్ 'బ్లిట్జ్ గ్రెగ్ - 2కే25' ను నిర్వహిస్తున్నారు. ' ఫ్యూచర్ ప్రేన్యూర్ షిప్ - క్రియేటింగ్ లీడర్స్ ఆఫ్ టుమారో' అని థీమ్ తో నిర్వహిస్తున్న రెండు రోజుల కార్యక్రమంలో బాగంగా శుక్రవారం జరిగిన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ బాల కిష్టా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వ్యాపార నాయకత్వాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రస్తుత యుగంలో డిజిటల్ మార్పు శరవేగంగా జరుగుతోందని, అందుకు అనుగుణంగా విద్యార్థులు కూడా మారాలని సూచించారు. గౌరవ అతిథిగా హాజరైన ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా మారాలని సూచించారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో కృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషిస్తుందని, అందుకు అనుగుణంగా విద్యార్థులు తమను తాము మెరుగుపరుచుకోవాలని సూచించారు. బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం హెడ్ ప్రొఫెసర్ వై జహంగీర్ మాట్లాడుతూ కార్యక్రమం గురించి వివరించారు. ఇది కేవలం ఒక కార్యక్రమం కాదని, ఆలోచనలు కార్యాచరణలు కలుసుకునే



ప్రదేశమని చెప్పారు. విద్యార్థులు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నాయకులుగా రూపాంతరం చెందించే వేదికగా దీనిని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ ఆఫ్ మేనేజ్మెంట్ ప్రొఫెసర్ శ్రీ రాములు, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శేఖర్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సమున్నత, ప్రొఫెసర్ స్మిత సాంబ్రాణి, ప్రొఫెసర్ వెంకటయ్య, డాక్టర్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ లోని వాలంతరి ( వాటర్ అండ్ ల్యాండ్ మేనేజ్మెంట్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్) లో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క సమీక్ష

**హైదరాబాద్2025 ఏప్రిల్11 (గాండీవం దిన పత్రిక)**

వాటర్ అండ్ ల్యాండ్ మేనేజ్మెంట్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ కార్యకలాపాలపై సమీక్ష సమావేశం కార్యకలాపాల వివరాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసిన అధికారులు వాటర్ అండ్ ల్యాండ్ మేనేజ్మెంట్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ బలోపేతం కోసం చర్యలు చేపడతామని మంత్రుల హామీ హాజరైన ఎంపీ బలరాం నాయక్, వాలంతరి డి జి అనిత, అధికారులు




## టి వి సూర్యం ను పరామర్శించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 11 గాండీవం**

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సిటీ కేబుల్ అధినేత ,టీవీ9 రిపోర్టర్ టీవీ సూర్యం ను శుక్రవారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు.జగిత్యాల లో ని కరీంనగర్ రోడ్డులో గురువారం రాత్రి టి సూర్యం ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా మార్గం మధ్యలో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడదాగా స్వల్ప గాయాలయ్యాయి, విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి పట్టణంలోని బుక వాడాలో నివాసం ఉంటున్న టీవీ సూర్య ఇంటికి వెళ్లి ప్రమాదం జరిగిన సంఘట, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.



## బహుజన బాంధవుడికి ఘన నివాళి

### ఘనంగా నివాళులర్పించిన పొలిటికల్ లీడర్లు, వివిధ పార్టీల నాయకులు

**కూసుమంచి ఏప్రిల్ 11 న్యూస్ గాండీవం తెలుగు దినపత్రిక**

మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిబాపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. పలువురు మండల నాయకులు మాట్లాడుతూ... అణగారిన వర్గాలకు ఆశాదీపంలా సంఘ సేవ చేశారని గుర్తు చేసుకున్నారు. బాలికల విద్య కోసం 1948 లో పూణేలో మొదటి స్కూల్ ను స్థాపించారన్నారు. కూసుమంచిలో మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మొహమ్మద్ హఫీజుద్దీన్, రేలా వెంకటరెడ్డి, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూలే సామాజిక కట్టుబాట్లను ఎదిరించి, కుల వ్యవస్థను నిర్మూలించేందుకు కృషి చేశారన్నారు. ఇతరానికి జ్యోతిబాపూలే ఆదర్శప్రాయుడన్నారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకుడు మొహమ్మద్ రఫీ,చెన్నా మోహన్ రావు, భారీ వీరభద్రం, గుండా లింగారెడ్డి, బెల్లంకొండ శరత్,గోవింద యల్లయ్య,పుల్లయ్య, సైదానాయక్, అధికారులు, లీడర్లు, ప్రజాసంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## పెగడపల్లి లో ఘనంగా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు.

### :- బీసీలకు 42% శాతం రిజర్వేషన్ కల్పించాలి

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 11 గాండీవం.**

జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండలం లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బాపు జ్యోతిరావు పూలే 199 జయంతి వేడుకలు జాతీయ బీసీ సంక్షేమ సంఘం, బిసి ఎస్సి ఎస్టి మైనార్టీ బహుజనముల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఓరుగల శీను ఆకుల విష్ణు బుర్ర రాములు గౌడ్,బండారి భీరయ్య, తోట మల్లేశం, ముల్క రాజేశం,తౌట్ గంగాధర్,పూసల తిరుపతి, కడారి తిరుపతి,ఇరుగురాల భూమేశ్వర్, మందపెల్లి అంజయ్య, చెట్ల కిషన్,అరికట్ల సంజీవ్,కట్ల సత్తయ్య, ఆడపు శీనువాస్,తడగొండ తిరుపతి,పుల్కం జలపతి, చెట్ల రాజు, చిన్నం తిరుపతి,నీరటి రాజుకుమార్,ధనియాల సురేష్ యాదవ్, గర్వందుల శేఖర్ గౌడ్,గంగుల కొమురెల్లి,గొల్లపల్లి రామచంద్రం, కొత్తూరి బాబు, నక్క గంగాధర్, శ్రీరామ్ అంజయ్య, ఆత్మకూరి చందు,ఆత్మకూరి రాజేష్,సుంకే ప్రకాష్, కొమురయ్య, గర్వందుల సతీష్, రమేష్, ఇరుగురాల అజయ్, తదితరులు పాల్గొన్నారు.



## సమానత్వము ఒక జీవన విలువగా మారినప్పుడే పూలే ఆశయాలు సాధించగలుగుతాం

**హుజురాబాద్, ఏప్రిల్ 11 (గాండీవం తెలుగు దినపత్రిక) :**

మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హుజరాబాద్ లో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాన్ని జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జ్యోతిబాపూలే చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం కళాశాల వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ మల్లారెడ్డి మాట్లాడుతూ, 19వ శతాబ్దంలోని కుల వివక్ష బాల్య వివాహాలు, స్త్రీలకు విద్యను నిరాకరించుట మొదలగు సమస్యల నుండి భారత సామాజిక వ్యవస్థను చైతన్యపరిచి తొలి సంఘసంస్కర్తగా పేరొందిన మహాత్మ జ్యోతిబాపూలే జీవిత విశిష్టతను ఈ తరం వారు తెలుసుకొని, ప్రజలు, పాలకులు ఆచరించినప్పుడే సమాజంలో సమానత్వం సాధించగలుగుతామని పేర్కొన్నారు.స్త్రీలకు విద్య ద్వారా మాత్రమే సాధికారత లభిస్తుందని. నమ్మిన పూలే, స్త్రీ విద్య కొరకు ప్రత్యేక పాఠశాలలు నిర్వహించారని చెప్పారు. బాలిక విద్య, వయోజన విద్య, వితంతు వివాహం మొదలగు గణనీయమైనటువంటి సామాజిక మార్పులకు పూలే శ్రీకారం చుట్టారని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. మహాత్మా పూలే అభిలషించిన సిద్ధాంతాలను, నేటి సమాజంలో అందరమూ ఒక జీవన విలువగా పరిగణించి ఆచరించినప్పుడే వారి ఆశయాలు నెరవేర్చినవారము అవుతామని అని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవ పథకం సమన్వయకర్త డాక్టర్ ఝాన్సీరాణి, అధ్యాపకులు డాక్టర్ రేణుక, డాక్టర్ స్వరూప రాణి, డాక్టర్ సుమలత, రమ, డాక్టర్ మహిపాల్ రెడ్డి, డాక్టర్ నరేందర్, డాక్టర్ ఓదెలు, లింగారెడ్డి, సిబ్బంది రమేష్, శ్రీనివాస్, అఖిన్, శారద, విద్యార్థులు పాల్గొన్నారు.



## మహాత్మ జ్యోతిరావు పూలే 119వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఆకినపల్లి శిరీష

**హుజూరాబాద్,ఏప్రిల్ 11 (గాండీవం తెలుగు దినపత్రిక) :**

జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు చంద్రశేఖర్ పిలుపుమేరకు శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల్లో అతిథిగా పాల్గొని. ఆయన చేసిన త్యాగాల ఫలితమే ఈరోజు మహిళ లోకం తమకు నచ్చినట్టుగా విధినభ్యసిస్తూ అన్ని రంగాల్లో ముందుంటున్నారని. దానికి ఎప్పుడు జ్యోతిరావు పూలే దంపతులకు ఆమె రుణపడి ఉంటానని తెలియజేస్తూ.. భవిష్యత్ తరాలకు మహనీయులు చేసిన త్యాగాలని తెలియజేసే బాధ్యత మనందరి మీద ఉన్నదని ఈ సందర్భంగా శిరీష చెప్పారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ మారేపల్లి శ్రీనివాస్, మొలుగూరి ప్రభకార్,తునికి సమ్మయ్య, షనిగరం భాస్కర్, సంజీవ్ ఎమ్మార్పీఎస్ నాయకులు రామచంద్రం, బాబు, పుష్ప, జనార్దన్, వెంకన్న, వేల్పుల రత్నం తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు..

**సంగారెడ్డి జిల్లా గాండీవం పత్రిక ఏప్రిల్ 11**



ప్రశాంత వాతావరణంలో ర్యాలీ నిర్వహించాలని నిర్వాసితులకు జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపియస్ గారి సూచనలు.రేపు తేది: 12.04.2025 హనుమాన్ జయంతినిపురస్కరించుకొని ముందస్తుగా జిల్లా ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపియస్ హనుమాన్ జయంతి ఉత్సవాలలో భాగంగా నిర్వహించే శోభాయాత్రలు ప్రశాంతంగా జరగడానికి జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. జిల్లా నలుమూలల, పలు ప్రధాన కూడళ్లలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసి, నిరంతరం పెట్రోలింగ్ చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ప్రజలు ఇబ్బందిపడే విధంగా పెద్ద శబ్దాలతో కూడిన డీజేలను ఏర్పాటు చేయకూడదని అన్నారు. ఇతర మతాల మనోభావాలను దెబ్బతినే విధంగా వివాదాస్పద పాటలు, నినాదాలు, ప్రసంగాలు ఉండకూడదని, ర్యాలీలో పాల్గొనే ప్రతి ఒక్కరూ శాంతియుతంగా, సహనంగా ప్రవర్తించాలని అన్నారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే రూమర్లు, అనవసర పోస్టులు పోస్ట్ లను నమ్మరాదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా రూమర్లను స్ప్రెడ్ చేస్తే అట్టి వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు. తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అన్నారు.

## హనుమాన్ జయంతి ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 11 గాండీవం**

జగిత్యాల జిల్లా కొండగట్టులో మూడు రోజులు జరుగుతున్న శ్రీ ఆంజనేయ స్వామి వారి చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పరిశీలించారు. కొండగట్టు లో జరుగుతున్న శ్రీ ఆంజనేయ స్వామి వారి చిన్న హనుమన్ జయంతి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆలయ అధికారులతో ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. మాల విరమణ కోసం అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ లను, భక్తులు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలని చెప్పారు.స్నానమాచారించే కోనేరుని పరిశీలించారు.కోనేరు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా, అలాగే మంచినీరు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, డీఎస్ పి రఘు చందర్, కొండగట్టు ఆలయ అధికారులు , జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్ , మల్యాల సిఐ నీలం రవి, మల్యాల ఎస్సై నరేష్,వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ యువతకు వరం

## రాజీవ్ యువ వికాసం పథకం.

## లింగాల అజయ్ కుమార్.

కొడిమ్యాల:ఏప్రిల్ 11(గాండీవం).



భవిష్యత్తును మలిచే గొప్ప పథకం రాజీవ్ వికాసం,ఈ పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కొడిమ్యాల మండల వైస్ ప్రెసిడెంట్ లింగాల అజయ్ కుమార్ అన్నాడు.ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ ఈ పథకం రూ.6,000 కోట్ల భారీ బడ్జెట్ తో రూపుదిద్దుకుంది అని అన్నారు.మార్చి 15 నుంచి ఏప్రిల్ 14 వరకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని,ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు పరిశీలన, లబ్ధిదారుల ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. జూన్ 2న మంజూరు పత్రాల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఒక్కో లబ్ధిదారుడికి అత్యధికంగా రూ. 4 లక్షల ఆర్థిక సాయం అవుతుందని,5 లక్షల మంది ఎస్సీ,ఎస్టి,బిసి, మైనారిటీ యువతకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.ఈ పథకం ద్వారా అర్హత కలిగిన నిరుద్యోగ యువత వ్యాపారం, స్వయం ఉపాధి రంగాల్లో ముందడుగు వేయగలుగుతారని ధీమా వ్యక్తం చేశారు.సొంతంగా వ్యాపారం ప్రారంభించాలని కలలు కనే వారికి ఇది భరోసా కల్పించే అవకాశం అని అన్నారు. ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకునేవారు కొత్తగా కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేయవలసిన అవసరంలేదని అధికారులు స్పష్టం చేశారని,2016 తర్వాత పొందిన ధ్రువీకరణ పత్రాలను కూడా పరిగణలకి తీసుకుంటామని వారు తెలిపారు.రేషన్ కార్డు,కుల ధ్రువీకరణ పత్రం,ఆదాయ ధ్రువీకరణ వీటిలో ఏ ఒక్కటి ఉన్న సరిపోతుందని అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్ లైన్ దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు. మండల కేంద్రంలో ఉన్న ఎంపీడీవో ఆఫీస్ లో 2 సెట్లు దరఖాస్తు ఫారాలను ఇవ్వాలని కోరారు. అందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి కోరారు. ఇంతటి చక్కని పథకాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆపద సమయంలో రక్తదానం చేసిన మేమున్నాము స్వచ్ఛంద సేవాసంస్థ సభ్యులు

కొడిమ్యాల:ఏప్రిల్ 11(గాండీవం).


కొడిమ్యాల మండలం కొనాపూర్ గ్రామానికి చెందిన మోహన్ రెడ్డి అనారోగ్యంతో జగిత్యాలలోని ప్రైవేట్ హాస్పిటల్ లో చేరగా రక్తహీనతతో బాధపడుతున్న పేషేంట్ మోహన్ రెడ్డికి రక్తం ఎక్కించాలని డాక్టర్ చెప్పాడు. పరిస్థితిని మేమున్నాము స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మొగిలిపాలెం శ్రీనివాస్ కు తెలుపగా సంస్థ సభ్యుడైనా ఇందూరి రమేష్,ఇందూరి రాజు ఇరువురిని జగిత్యాల బ్లడ్ బ్యాంక్ కు పంపించి రక్తదానం చేయించాడు,రక్తదానం చేసిన రమేష్,రాజు ని పేషేంట్ కుటుంబ సభ్యులు సంస్థ అధ్యక్షుడు శ్రీనివాస్, పలువురు అభినందించారు




# మహాత్మా జ్యోతిరావు పూలే గారి జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన ప్రముఖ న్యాయవాది మహమ్మద్ నిజామొద్దీన్ రషీద్.

(సంగారెడ్డి జిల్లా గాండీవం పత్రిక ఏప్రిల్ 11 )

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా న్యాయవాదులు సంగారెడ్డి పట్టణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది మహమ్మద్ నిజామొద్దీన్ రషీద్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి, అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడి, సమసమాజ స్థాపనలో భావితరాలకు నిత్యస్ఫూర్తిగా నిలిచిన దీనజన బాంధవుడు మన మహాత్మా జ్యోతిరావు పూలే అని వారి సేవలను మరియు వారి త్యాగాలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు టి. శ్రీనివాస్, జి. భాస్కర్, పి. రవికుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంభ సభ్యులను పరామర్శించిన ఆత్రం సుగుణక్క

ఇంద్రవెల్లి గాండీవం పత్రిక ఏప్రిల్ 11

ఇంద్రవెల్లి మండలం ధనోర గ్రామానికి చెందిన షేక్ శాదాబ్ గురువారం ధనోర సమీపంలో జరిగిన ప్రమాదంలో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క శుక్రవారం వారి నివాసానికి వెళ్లి కుటుంభ సభ్యులను పరామర్శించారు.షేక్ శాదాబ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యాకుబ్ భేగ్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.



# ఇస్రో యంగ్ సైంటిస్ట్ కార్యక్రమానికి మోడల్ స్కూల్ విద్యార్థిని ఎంపిక

:- జగిత్యాల జిల్లాకు మొదటిసారి ఇస్రో యువిక - 2025 కు విద్యార్థిని

:- అభినందించిన జగిత్యాల డీఈవో రాము

ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 11 గాండీవం



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం ప్రభుత్వ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల విద్యార్థిని కొలకాని అశ్వినికి ఇస్రో యువిక 2025 (యువ విజ్ఞాని కార్యక్రమం) యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రామ్ శిక్షణకు ఎంపిక అవడం అభినందనీయమైన విషయమని జగిత్యాల జిల్లా డిఇఓ విద్యాధికారి కె రాము పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాకు మొదటిసారి యువిక 2025 ఎంపికైన 9వ తరగతి విద్యార్థిని కొలకాని అశ్విని ని శుక్రవారం జిల్లా విద్యాధికారి కె రాము అభినందించారు. 2019 సంవత్సరం నుండి యువికా కార్యక్రమం ఇస్రో చేపట్టిందని మొదటిసారి జగిత్యాల జిల్లా నుండి కొడిమ్యాల మోడల్ స్కూల్ విద్యార్థిని కొలకాని అశ్విని ఎంపికైందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులు విజ్ఞాన శాస్త్ర విషయాలలో ఉత్సాహంతో ముందుకు రావాలని ఆయా రంగాలలో నిర్వహించే ప్రత్యేక పరీక్షలు శిక్షణలకు పాల్గొని విజ్ఞానాన్ని పెంపొందింప చేసుకోవాలన్నారు. అశ్విని తల్లిదండ్రులు లచ్చన్న , లక్ష్మి లను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల స్థాయి నుండి అమ్మాయిలను విద్యా రంగంలో ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టించగలరని పేర్కొన్నారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో 9వ తరగతి విద్యార్థులకు వివిధ పరీక్షల నిర్వహించి దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 350 మంది విద్యార్థులకు మే 19 వ తారీకు నుండి ప్రత్యేక శిక్షణ నిర్వహిస్తారని విద్యార్థులు వైజ్ఞానిక పరమైన ప్రతిభ పాటవ పోటీలలో తప్పకుండా పాల్గొనాలని పేర్కొన్నారు. ఆయా పాఠశాలల నుండి లక్షల మంది విద్యార్థులు దేశవ్యాప్తంగా పోటీపడిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మోడల్ స్కూల్ విద్యార్థిని ఎంపిక కావడం ప్రత్యేకతను సంతరించుకుంది. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తమ సత్తా చాటగలరని తెలుస్తుంది. విద్యార్థినికి ప్రోత్సాహకంగా జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం, శ్రద్ధ వైద్యశాల వారు నగదు బహుమతిని డిఈఓ చేతుల మీదుగా అందించారు ఈ కార్యక్రమం లో జగిత్యాల జిల్లా డి ఎస్ ఓ మచ్చ రాజశేఖర్ , కొడిమ్యాల మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి లావణ్య, సైన్స్ ఉపాధ్యాయులు విజయ్ కుమార్ , వెంకటరమణ, సత్యానందం ఎంఈఓ లు దామోదర్ రెడ్డి, శ్రీనివాస్ , రాజ కిషన్, రామచంద్రం హరీష్ పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబా పూలే ఆశయాలను కొనసాగిద్దాం

కె.వి.పి.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరి కిషోర్

జమ్మికుంట,ఏప్రిల్ 11 (గాండీవం తెలుగు దినపత్రిక) :

మహాత్మా జ్యోతిబాపూలే ఆశయాలను కొనసాగిద్దామని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరి కిషోర్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్సీ సంక్షేమ వసతి గృహంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో జ్యోతిబా పూలే 198వ జయంతోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ, జ్యోతిబాపూలే 1827వ సంవత్సరంలో వెనుకబడిన తరగతి కుటుంబంలో జన్మించి విద్యను అభ్యసించడానికి వెళ్ళినప్పుడు అనేక రకాలుగా కులవివక్ష ఎదుర్కొన్నాడని అన్నారు. ఆయన అందరికీ విద్య, ఉపాధి అవకాశాల కోసం పోరాటం చేసి మనుషులంతా ఒకటే.. కులమతాలు లేని సమాజం నిర్మించాలని ప్రతి ఒక్కరికి విద్య ద్వారానే అది సాధ్యం అవుతుందని చెప్పారు. స్త్రీలు కూడా చదువుకోవాలని మొట్టమొదటిసారిగా ఆయన భార్య సావిత్రిబాయి పూలేకి విద్య నేర్పించి ఆ కాలంలో స్త్రీలకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసి విద్య నేర్పించడం జరిగిందని పేర్కొన్నారు. నేటి సమాజంలో కులవివక్ష అనేక రూపాల్లో ఉంటుందని. అది అంతమొందించినప్పుడే భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ప్రపంచ పటంలో ఉంటుందన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని కులమతాలు భారతదేశంలో మాత్రమే ఉన్నాయని. భారతదేశంలో బడుగు బలహీన వర్గాలు కొన్ని వేల సంవత్సరాల నుండి కులవివక్ష ఎదుర్కొంటున్నారని.



అందువల్లనే వారు అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచం వేగంగా అభివృద్ధి చెందుతున్న దానికి తగిన విధంగా భారతదేశం అభివృద్ధి చెందాలని. అది కేవలం విద్యార్థుల ద్వారా విద్యను అందించడం వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సమ సమాజ స్థాపన కోసం విద్యార్థులు పోరాడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రతి ఒక్కరికి ఉన్నత విద్య వరకు ఉచిత విద్యను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు కుమార్, శ్రీనివాస్, రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐటీ కంపెనీలు ఎంతో విలువైనవిగా భావించే నైపుణ్యాలు, జ్ఞానం మరియు సాఫ్ట్ స్కిల్స్ గురించి విద్యార్థులకు పూర్తి సమాచారం అందచేస్తాయి

గాండీవం తెలుగు దినపత్రిక

శ్రీ చైతన్య విద్యార్థుల ఇన్ఫోసిస్ క్యాంపస్ సందర్శన స్థానిక పొన్నేకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజీ. 60 మంది విద్యార్థులు క్యాంపస్ టు కార్పొరేట్ కనెక్ట్ ప్రోగ్రాం లో భాగంగా టాస్క్ ఆధ్వర్యంలో ఈ రోజు పోచారం లోని ఇన్ఫోసిస్ క్యాంపస్ ని సందర్శించారు. ఈ సందర్శించడం ద్వారా విద్యార్థులకు వాస్తవ ప్రపంచ, ఉపాధిని పెంచడం మరియు సాంకేతికత మరియు సంస్థాగత డైనమిక్స్పై లోతైన అవగాహనను కల్పించడం ద్వారా ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది అని విద్యార్థులు ప్రస్తుత టెక్నాలజీ మరియు వాటికి కావాల్సిన శిక్షణ మరయు, నిపుణులతో మాట్లాడడం ద్వారా కార్పొరేట్ లో ఉన్న పనివిధానం మరియు కంపెనీ వాతావరణాన్ని ప్రత్యక్షంగా ఇది పరిశ్రమ సంసిద్ధతను పెంచుతుందిఅని మరియు %×ు% రంగంలో ఉపాధిని పొందే మెరుగైన అవకాశాన్ని పొందవచ్చు అని ఇన్ఫోసిస్ టెక్నికల్ స్టేట్ హెడ్ నివాస్ విద్యార్థులతో జరిగిన చర్చా కార్యక్రమం లో అన్నారు. ఈ సందర్శనలు ఇన్ఫోసిస్ మరియు ఇతర ఐటీ కంపెనీలు ఎంతో విలువైనవిగా భావించే నైపుణ్యాలు, జ్ఞానం మరియు సాఫ్ట్ స్కిల్స్ గురించి విద్యార్థులకు పూర్తి సమాచారం అందచేస్తాయి అని కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మురళి కృష్ణ మాట్లాడుతూ ఈ సందర్శనలు ఒక పెద్ద సంస్థలోని వివిధ విభాగాలు ఎలా సహకరిస్తాయో ఒక సంగ్రహావలోకనం అందిస్తాయి, ఇది విద్యార్థుల భవిష్యత్తు కెరీర్లకు విలువైనదిగా ఉంటుంది అని అన్నారు.ఈ సందర్శన లో కళాశాల డీన్ డాక్టర్ వి సుదర్శన్, కళాశాల సీనియర్ ఫాకల్టీ సతీష్, ఉదయ్ కన్నా, నళిని పాల్గొన్నారు.ప్రిన్సిపాల్జి





# రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో పాల్గొన్న

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్..

గాండీవం తెలుగు దినపత్రిక

ఖమ్మం నగరంలోని త్రీ టౌన్ పరిధిలోని 35,37 వ డివిజన్ లలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు.. మొదట మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..




# హనుమాన్ జయంతి పురస్కరించుకొని

గాండీవం తెలుగు దినపత్రిక

సంగారెడ్డి పట్టణంలోని విజయ మల్టి డెంటల్ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత %శీజూ% నిర్వహిస్తున్నారు ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని డాక్టర్ పవన్ శర్మ అన్నారు 14 నుండి 16వ తారీకు ఉచితంగా ఓపి విదాయించుకోవాలని అన్నారు

# ఏప్రిల్ 13 న వల్లభికి మందకృష్ణ మాదిగ రాక

ఎమ్మెస్పీ జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ

గాండీవం తెలుగు దినపత్రిక

ఏప్రిల్ 13వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ముదిగొండ మండల పరిధిలోని వల్లభి గ్రామానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సామాజిక ఉద్యమాల రథసారథి మానవతావాది పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ రానున్నారని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు వంగూరు ఆనందరావు మాదిగ తెలియజేసినారు ఖమ్మం రూరల్ మండల పరిధిలోని మదలపల్లి లొ నేడు గ్రామ మహాసభను మదలపల్లి ఎమ్మార్పీ యస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గొడ్డు గార్ల వసంతరావు మాదిగ అధ్యక్షతన జరిగిన మహాసభలో ఆనందరావు మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం అలుపెరగని పోరాటాలు నిర్వహించి అనేక సామాజిక ఉద్యమాలు నిర్వహించి ఆ ఉద్యమాలలో మానవీయ కోణంలో మానవతాదృ పథంతోని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమ ఫలితాలను సాధించిన విజయాలను ఈనాటి సమాజానికి అందించటం జరిగిందని అదేవిధంగా అలాంటి సామాజిక ఉద్యమా ల రథసారథి మందకృష్ణ మాదిగ పర్యటనను విజయవంతం చేయుటలో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి జాతీయ రాష్ట్ర జిల్లా మండల నాయకులు కార్యకర్తలు జిల్లా నలుమూలల నుండి అత్యధిక సంఖ్యలో పాల్గొని వేలాది మందితో డప్పు వాయిద్యాలతో ముదిగొండ మండల కేంద్రంలో స్వాగతం పలకాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలియజేసినారు ఏప్రిల్ 13వ తేదీన జిల్లా నలుమూలల నుండి ముదిగొండ మండల కేంద్రానికి సకాలంలో ఉదయం 10 గంటలకే ఎంఆర్పిఎస్ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు విధిగా పాల్గొనాలని తెలియజేసినారు ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు సిరిపురపు బొందయ్య మాదిగ జిల్లా సీనియర్ నాయకులు కనకం జనార్ధన్ మాదిగ బోయని కృష్ణ మాదిగ మరియు గ్రామ కమిటీ నాయకులు రామకృష్ణ మాదిగ డీలర్ శ్రీను మాదిగ హరికృష్ణ మాదిగ గురునారాయణ మాదిగ సతీష్ మాదిగ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు మాదిగ మేస్త్రి వెంకన్న మాదిగ కోట శంకర్ మాదిగ భాస్కర్ మాదిగ గణేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా మహాత్మా జ్యోతిబాపూలే జయంతి

**జమ్మికుంట, ఏప్రిల్ 11 (గాండీవం తెలుగు దినపత్రిక) :**



ఇల్లందకుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కుల వివక్షకు వ్యతిరేకంగా సమ సమాజం కోసం పోరాడిన బహుజన తత్వవేత్త దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది కుమార్, కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది కుమార్ మాట్లాడుతూ, దేశానికి జ్యోతిబాపులే అందించిన సేవలను స్మరించుకున్నారు. వర్ణవివక్షను రూపుమాపడం కోసం దళిత బహుజన మహిళా వర్గాల అభ్యున్నతి కోసం, మహాత్మా జ్యోతిరావు పూలే ఆచరించిన కార్యచరణ మహొన్నతమైందని తెలిపారు. భారతదేశంలో అట్టడుగు వర్గాల పై జరుగుతున్న దాష్టికాలపై పోరాటం చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే. తన జీవితాన్ని భార్య సావిత్రిబాయి సహకారంతో పోరాటం ప్రతిఘటన సంస్కరణకు అంకితం చేసిన మహొన్నతుడాయన. కుల లింగ వివక్షతకు తావు లేకుండా విద్యా సమానత్వం ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయని పూలే ఆలోచన విధానాన్ని తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ముందుకు తీసుకెళుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం జ్యోతి బాపులేను స్మరించుకుంటూ ప్రగతి భవన్ కు మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ గా నామకరణం చేసుకున్నామని గుర్తు చేశారు. జ్యోతిబాపూలే విద్యకు ఇచ్చిన ప్రధాన్యతతో వెనకబడిన తరగతుల గురుకులాలకు మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులాలుగా ముందుకు వెళుతున్నాయనీ అన్నారు తెలంగాణలో సామాజిక న్యాయం కోసం దేశానికే దిక్సూచిగా తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేసుకున్నామని వెల్లడించారు. బీసీలకు 42 శాతం రాజకీయ, విద్య, ఉద్యోగాలు రిజర్వేషన్లు పెంచడానికి చట్టం చేసుకున్నామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం జ్యోతిరావు పూలే ఆశయాలను ముందుకు తీసుకుపోతూ సామాజిక న్యాయం ఆర్థిక అభివృద్ధి తదితర అంశాలతో ముందుకు పోతున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కనుమల్ల సంపత్, పెద్ది శివకుమార్, గోలి కిరణ్, గుడిశాల పరమేశ్వర్, బొమ్మ శీను, మారపల్లి ప్రశాంత్, కారింగుల రాజేందర్, మీస రాజయ్య, గంగారపు మహేష్, కోడం శ్రీనివాస్, తోడేటి కిషన్, గురుకుంట్ల స్వామి, అన్నారపు సాయి, బండి మల్లయ్య, మ్యాడిద తిరుపతిరెడ్డి, కారెట్ల పెళ్లిమణి, మోటపోతుల రాము, దారా నరేష్, జక్కు కుమార్, మంకు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ విగ్రహ పునః ప్రతిష్టాపన మహొత్సవంలో పాల్గొన్న ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్ గాండీవం పత్రిక ఏప్రిల్ 11**

జన్నారం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో హనుమాన్ విగ్రహ పున: ప్రతిష్టపన కార్యక్రమంలో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని, పాడి పంటలు బాగా పండాలని ప్రపంచమంతా సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మ జ్యోతిరావు పూలే సమానత్వానికి శాశ్వత ప్రేరణ

**మహాత్మా జ్యోతిరావు పూలే ఆదర్శప్రాయుడు... టీజీఐఐసీ చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డి.**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి గాండీవం తెలుగు దినపత్రిక**

మహాత్మ జ్యోతిరావు పూలే సమానత్వానికి శాశ్వత ప్రేరణ అని అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే అందరికీ ఆదర్శప్రాయుడని ఆయన అనుసరించిన మార్గం అందరికీ ఆచరణీయమని టి.జి.ఐ.ఐ.సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన జయంతోత్సవాలు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ సందర్భంగా చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ పూలే 199 వ జయంతి సందర్భంగా ఆయన త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఒక సామాన్యుడిగా మొదలై ఒక సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు. సామాజిక కార్యకర్తగా, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త పూలే భావితరాలకు సైతం మార్గదర్శకుడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సమాజంలో వివక్షకు తావు లేదని, సమానత్వం ఉండాలని జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియడారు. వెనుకబడిన వర్గాలు, దళిత జనోద్ధరణకు పూలే ఎంచుకున్న బాట, అనుసరించిన మార్గం సమాజ శ్రేయస్సును కాంక్షించే వారందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావ్ పూలే 199 జయంతి ఉత్సవాలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు . బడుగు బలహీన వర్గాలకు విద్యాపరంగా ఉపాధి పరంగా సమగ్ర అభివృద్ధిని అందించేందుకు మహాత్మ జ్యోతిరావ్ పూలే చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ సంక్షేమ అధికారి





జగదీష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, ప్రజా సంఘాల నాయకులు బీరయ్య యాదవ్, కూన వేణు, మురళి కృష్ణ, అనంతయ్య, దుర్గ ప్రసాద్, రామారావు, మాణిక్యం, ముప్పారం ప్రకాష్, రమేష్ గౌడ్, ఆశన్న గౌడ్, ప్రభుగౌడ్ ప్రవీణ్ కుమార్ ,బాలు, మునిపల్లి సత్యనారాయణ ,రఘు ,అశోక్, విద్యార్థులు,వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంఘం ఆధ్వర్యంలో పూలే 198 జయంతి సందర్బంగా నివాళులు....

**ఈ కార్యక్రమం లో పాల్గొన్న బహుజన సంఘాల నాయకులు..**

**గాండీవం తెలుగు దినపత్రిక**

పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం లో తెలంగాణ బీసీ సంఘం ఆధ్వర్యంలో.. బహుజన నాయకుల సమక్షంలో... పూలే 198వ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ సంఘం పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ పోశం నాగార్జున మాట్లాడుతూ..సమానత్వం కోసం పోరాడిన తత్వవేత్త జ్యోతిబా పూలే ఆయన ఆశయాలు స్ఫూర్తిదాయకం మనుషులంతా అన్ని రంగాల్లో సమానత్వంతో జీవించాలని, ఆధిపత్య విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారపోసిన భారతీయ సామాజిక తత్వవేత్త, బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే అని ఆయన ఆశయాలు, కార్యాచరణ నేటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. కూసుమంచి మండలం లోని మహాత్మా జ్యోతిబా పూలే 198వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూలె చిత్ర పటానికి పోశం నాగార్జున, కొమ్ము ప్రసాద్ పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కొమ్ము ప్రసాద్... మాట్లాడుతూ సామాజిక దార్శనికుడుగా, సంఘ సంస్కర్తగా, వర్ణ వివక్ష వ్యతిరేక పోరాటానికి బాటలు వేసిన మహనీయుడు పూలే అన్నారు. వివక్షలేని సమానత్వ సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గొప్ప సామాజిక తత్వవేత్త జ్యోతిబా పూలే అని కొనియాడారు. పూలే ఆశయాలు, ఆశలకు అనుగుణంగా మనమందరం నడుచుకోవాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో... తెలంగాణ బీసీ సంఘం పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ పోశం నాగార్జున, దళిత బహుజన నాయకులు కొమ్ము ప్రసాద్, గిరిజన నాయకులు లింగన్న జాదవ్, బంజారా నాయకులు మంగ్య నాయక్, కమ్యూనిస్ట్ నాయకులు నర్సిరెడ్డి నాగిరెడ్డి, ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు..



## ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే పల్లెనిద్ర తొలి రోజుబందరువానిపేటలో బస చేసిన ఎమ్మెల్యే గొండు శంకర్

**గాండీవం పత్రిక ఏప్రిల్ 11**

ప్రజాసమస్యలు తెలుసుకునేందుకు పల్లెనిద్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. తొలి రోజు పల్లెనిద్రలో భాగంగా బందరువానిపేటలో ఎమ్మెల్యే గొండు శంకర్ బస చేశారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి గ్రామంలోని అన్ని వీధుల్లో పర్యటిస్తూ పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు. ముఖ్యంగా త్రాగు నీరు సమస్య ఉందని ప్రజలు తెలియజేశారు వెంటనే చర్యలు తీసుకోవాలని %=ఔ% అధికారులను ఆదేశించారు స్థానిక సిబ్బందితో మాట్లాడుతూ పారిశుధ్య మెరుగుకు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని సకాలంలో కాలువల్లో పూడికలు తొలగించాలని చెప్పారు. వ్యాధులు ప్రబలకుండా దోమల మందును పిచికారి చేయాలన్నారు. ముఖ్యంగా మురుగునీరు రోడ్లపై ప్రవహించకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఆరోగ్యం బాగుంటేనే అన్ని సౌకర్యాలు ఉన్నట్టు అని ప్రజలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయిస్తోందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆర్థిక సంఘం నిధులు పక్కదాని పట్టించడంతో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు లేక దుర్భరంగా తయారైందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయితీల అభివృద్ధికి పూర్తిస్థాయిలో కట్టుబడి ఉన్నారన్నారు.





## ఖమ్మం జిల్లాలో గంజాయి కలకలం

**ఖమ్మం జిల్లా: గాండీవం పత్రిక ఏప్రిల్ 12**

ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం వి ఎం బంజర్ బస్టాండ్ లో ఓ వ్యక్తి అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయిని వీఎం బంజర్ పోలీసులు పట్టుకున్నారు,పోలీస్ వివరాల ప్రకారం... శుక్రవారం పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామానికి చెందిన చెందిన బోయిన వెంకటరమణ అనే వ్యక్తి ఒరిస్సా నుండి సుమారు 70 వేల రూపాయల విలువ చేసే 1కేజీ 110 గ్రాముల ఎండు గంజాయిని భద్రాచలం నుండి విజయవాడ బస్సులో తరలిస్తున్నాడన్న పక్క సమాచారంతో...వి.ఎం బంజర్ ఎస్సై కె,వెంకటేష్ తన సిబ్బందితో తనిఖీ నిర్వహించి గంజాయిని పట్టుకున్నారు, విజయవాడ బస్సులో గంజాయితో ప్రయాణిస్తున్న వెంకటరమణ ను పట్టుకొని తనిఖీ చేయగా..అతనివద్ద గంజాయి దొరకడంతో గంజాయిని స్వాధీన పరచుకుని అతనిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.



## జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో పాల్గొన్న ఆత్రం సుగుణక్క

**బజార్హత్నూర్:ఆదిలాబాద్ జిల్లా గాండీవం పత్రిక ఏప్రిల్ 11**

బజార్హత్నూర్ మండలం జై బాపు, జై భీమ్ నినాదాలతో మారుమోగింది. శుక్రవారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క తో పాటు మాజీ ఎంపీ సోయం బాపూరావు, మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు,కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆడే గజేందర్, ఏఐసీసీ మెంబర్ నరేష్ జాదవ్ పాల్గొన్నారు. మండలంలోని దెగామా గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం ప్రారంభమైన పాదయాత్ర జాతర్ల గ్రామం మీదుగా బజార్హత్నూర్ మండల కేంద్రం వరకు సాగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సుగుణక్క మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ లను బిజెపి అవమానిస్తుందన్నారు. మతపరమైన రాజకీయాలు చేస్తూ బడుగు బలహీన వర్గాలను అణిచివేసే విధంగా పాలన







# కుల మతాలకు ఐకమత్యం భారతదేశం..

**వక్ఫ్ బోర్డు రద్దు కోసం మైనార్టీ ర్యాలీ.**

**ర్యాలీలో పాల్గొన్న (మహబూబ్ నగర్ గాండీవం దినపత్రిక ఏప్రిల్ 11)**

ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మరియు మైనారిటీ నాయకుడు ఇబ్రహీం. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ముస్లిం పౌరులు వక్ఫ్ బోర్డు రద్దు చేయడంపై భారీ ర్యాలీ నిర్వహించారు. ముస్లిం సోదరులకు మహబూబ్నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మద్దతు తెలిపారు. ఏదైనా నూతనంగా ప్రవేశపెట్టే బిల్లు ప్రజలందరికీ ఆమోద యోగ్యంగా ఉండేలా చూసుకోవాలని మైనారిటీలకున్న సమస్యలు ఏంటో విని ఆ విధంగా సవరణలు చేయాలని సూచించారు.



## మహాత్మ జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన కార్పొరేటర్

పటాన్చెరు 2025 ఏప్రిల్ 11 గాండీవం దినపత్రిక)

బడుగు,బలహీన వర్గాల హక్కులకై పోరాడిన యోధుడు,విద్య ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమని నమ్మిన సంఘసంస్కర్త శ్రీ మహాత్మా జ్యోతిబా పూలే గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుడి స్మృతికివే రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద ఉన్న కార్పొరేటర్ కార్యాలయంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతోకలిసి శ్రీ మహాత్మా జ్యోతిబా పూలే గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించిన స్థానిక రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ .వారితో డివిజన్ అధ్యక్షులు ఈశ్వర్ సింగ్, జిల్లా ఓబిసి ఛైర్మెన్ మావిన్ గౌడ్, పీటర్,ఐ లేష్ ఐలాపూర్, కిరోసెన్ హబీబ్, రంజీ,యలవర్తి మల్లేష్, సామ్రాట్,రఫీ, సుంకు స్వామి, బైకన్ నవీన్ యాదవ్, రమేష్, హన్మంతు,జనార్ధన్,మల్లేష్ తదితరులు.



## నూతనంగా నిర్మిస్తున్న బీరప్ప గుడికి విరాళం అందజేసిన

ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త.

శివంపెట ( గండివం దినపత్రిక ) ఏప్రిల్ 11.

శివంపేట మండల్ లచ్చి రెడ్డి గూడెం గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న బీరప్ప గుడి కి ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి 51,000 వేల రూపాయిలు విరాళం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ గ్రామంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు నా వంతు కృషి ఎల్లప్పుడు ఉంటుంది ఆయన తెలియజేశారు.



## సమానత్వం కోసం పోరాడిన తత్వవేత్త జ్యోతిరావు పూలే..

ఆయన ఆశయాలు స్ఫూర్తిదాయకం ...

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి.

హైదరాబాద్ 2025 ఏప్రిల్ 11 (గాండీవం దినపత్రిక)

మహాత్మ జ్యోతి రావు పులే 198 వ జయంతిని పురస్కరించు కొని హైదర్ గూడ ఓల్డ్ ఎమ్మెలే క్వాటర్స్ వద్ద నూతనంగా పులే దంపతుల విగ్రహావిష్కరణ లో పాల్గొన్న పాలడుగు శ్రీనివాస్ ఉస్మానియా యూనివర్సిటీ లీడర్ మనుషులంతా అన్ని రంగాల్లో సమానత్వంతో జీవించాలని, ఆధిపత్య విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారపోసిన భారతీయ సామాజిక తత్వవేత్త, బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని ఆయన ఆశయాలు, కార్యాచరణ నేటికీ స్ఫూర్తిదాయకమని పాలడుగు శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక దార్శనికుడుగా, సంఘ సంస్కర్తగా, వర్ణ వివక్ష వ్యతిరేక పోరాటానికి బాటలు వేసిన మహనీయుడు పూలే అన్నారు. వివక్షలేని సమానత్వ సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గొప్ప సామాజిక తత్వవేత్త జ్యోతిరావుపూలే అని కొనియాడారు. పూలే ఆశయాలు, ఆశలకు అనుగుణంగా సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా అభ్యున్నతి కోసం కృషి చేశారు.



## ఒంటిమిట్టలో శ్రీ సీతారామ లక్ష్మణులకు స్వర్ణ కిరీటాలు

గాండీవం పత్రిక ఏప్రిల్ 11

రూ.6.60 కోట్ల విలువైన మూడు వజ్రాలు పొదిగిన స్వర్ణ కిరీటాలను విరాళంగా అందించిన పెన్నా సిమెంట్స్ అధినేత శ్రీ ప్రతాప్ రెడ్డి ఒంటిమిట్టలోని శ్రీ కోదండ రామాలయానికి సుమారు రూ.6.60 కోట్ల విలువైన మూడు వజ్రాలు పొదిగిన స్వర్ణ కిరీటాలను, పెన్నా సిమెంట్స్ అధినేత శ్రీ ప్రతాప్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులతో కూడి శుక్రవారం నాడు విరాళంగా అందించారు.దాదాపు 7 కేజీల బంగారంతో తయారు చేసిన ఈ స్వర్ణ కిరీటాలను ఆలయంలో టీటీడీ ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఈవో శ్యామలరావులకు దాత అందించారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, ఈ కిరీటాలను శ్రీ సీతారామ లక్ష్మణుల మూలమూర్తులకు అలంకరించారు.



# 199 వ మహాత్మా జ్యోతి బా పూలే జన్మదిన వేడుకలు

ఆదిలాబాద్ జిల్లా గాండీవం పత్రిక ఏప్రిల్ 11

199 వ మహాత్మా జ్యోతి బా పూలే జన్మదిన వేడుకలను బీసీ స్టడీ సర్కిల్ లో విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం భూక్తా పూర్ పూలే చౌక్ లో జ్యోతి బా పులే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన తరువాత జడ్పీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జ్యోతి బా పూలే జయంతి వేడుకలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, శాసన సభ్యులు పాయల్ శంకర్.జ్యోతి ప్రజ్వలన గావించి మహాత్మా జ్యోతి బా పూలే చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్కోచ్ అవార్డు అందుకున్న సందర్భంగా శాసన సభ్యులు, బీసీ సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, స్త్రీల విద్య కోసం పాటుపడిన మహాత్మా జ్యోతి బా పూలే అందరికి ఆదర్శ ప్రాయుడని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.మహిళలకు విద్యను అందించేందుకు అహర్నిశలు శ్రమించిన మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక కార్యకర్త, మేధావి, కులాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం, వారిలో ఆత్మ స్థైర్యం కల్పించి హక్కుల కోసం పోరాడి సాధికారతకు కృషి చేశారని అన్నారు. తన భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి భారత దేశంలో మహిళలకు విద్యను అందించేందుకు పాఠశాలలను ప్రారంభించి విద్యను సమాన హక్కుగా మహిళలకు అందించేందుకు కృషి చేశారని ఆయన తెలిపారు.ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ మహాత్మా



జ్యోతి బా పూలే చేసిన కృషి మరువలేనిదని ఆయన ఆశయాలను, అడుగుజాడల్లో నడవాలని అన్నారు చదువుతోనే సామాజిక అభివృద్ధి జరుగుతుందని భావించిన ఆయన ఆ రోజుల్లోనే విద్యాభివృద్ధికి కృషి చేశారని ఆయన అన్నారు ఆయన ఆశయాలకు అనుగుణంగా సామాజికంగా అన్ని వర్గాలు అభివృద్ధి చెందేందుకు పాటుపడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, %తీఎశీ% వినోద్ కుమార్, బిసి సంక్షేమ శాఖ అధికారి రాజలింగు , డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, బిసి సంఘ అధ్యక్షులు దత్తు, సెక్రటరి కలాల శ్రీనివాస్, మాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్, విజయ్ కుమార్, బీసీ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాలకు విద్యాప్రదాత మహాత్మ జ్యోతిరావు పూలే కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలి

సిద్దిపేట గాండీవం తెలుగు దినపత్రిక

ప్రముఖ సామాజిక ప్రజా సేవకులు రాష్ట్ర గవర్నర్ గారిచే తెలంగాణ రాష్ట్ర స్థాయి సిల్వర్ గోల్డ్ అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్ నేడు సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో పత్రికా విలేకరులకు ప్రకటన విడుదల చేసిన ప్రముఖ సామాజిక ప్రజా సేవకులు రాష్ట్ర గవర్నర్ గారిచే తెలంగాణ రాష్ట్ర స్థాయి సిల్వర్ గోల్డ్ అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ బహుజన ఆశా కిరణం విద్య ప్రదాత మహనీయుడు పోరాట యోధుడు మాత్మ జ్యోతిరావు పూలే కేంద్ర ప్రభుత్వం వారు చేసిన సామాజిక సమానత్వం కోసం పోరాట యోధుడికి భారతరత్న ప్రకటించాలని ప్రముఖ సామాజిక ప్రజాసేవకులు రాష్ట్ర గవర్నర్ గారిచే తెలంగాణ రాష్ట్ర స్థాయి సిల్వర్ గోల్డ్ అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్ కేంద్ర ప్రభుత్వం కోరారులి మహారాష్ట్ర ప్రభుత్వం గత నెల 24న భారతరత్న ఇవ్వాలని అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేయడం శు భసూచకమని ఆయన పేర్కొన్నారు.మాత్మ జ్యోతిరావు పూలే జయంతి198 సందర్భంగా నేటి యువత వారిని ఆదర్శం తీసుకోవాలని కోరారు పేద ప్రజల కోసం నిరంతరం పనిచేసిన యూధుడని జ్యోతిరావు పూలే అనేక పోరాటాలు చేసి పెతందరి వ్యవస్థను రూపుమాపిన గొప్ప పోరాట యోధుడని అన్నారు. మహారాష్ట్రలో పూణేలో వారి గృహాన్ని సందర్శించిన సందర్భాన్ని వలస సుభాష్ చంద్రబోస్ గుర్తు చేశారు వారి గృహంలో పేద వర్గాలకు వారి బావి నుండి నీటిని అందించిన మహానుభావుడు ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.జ్యోతిరావు గోవిందరావు పూలే (11 ఏప్రిల్ 1827 – 28 నవంబర్ 1890) మహారాష్ట్రకు చెందిన భారతీయ సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త, కుల వ్యతిరేక సంఘ సంస్కర్త మరియు రచయిత అతని పని అంటరానితనం మరియు కుల వ్యవస్థ నిర్మూలన మరియు మహిళలు మరియు అణగారిన కులాల ప్రజలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషితో సహా అనేక రంగాలకు విస్తరించింది అతను మరియు అతని భార్య సావిత్రీబాయి పూలే భారతదేశంలో స్త్రీల విద్యకు మార్గదర్శకులు. పూలే తన మొదటి బాలికల పాఠశాలను 1848లో పూణేలో తాత్యాసాహెబ్ భిడే నివాసం లేదా భిదేవాడలో ప్రారంభించాడు.అతను తన అనుచరులతో కలిసి సత్యశోధక్ సమాజ్ (సత్యశోధకుల సంఘం)ను స్థాపించాడు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన ఈ సంఘంలో అన్ని



మతాలు, కులాల వారు భాగస్వాములు కావచ్చు. మహారాష్ట్రలోని సాంఘిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తి గౌరవప్రదమైన మహాత్ముడి అని వారు కొనియాడారు

## బడుగు బలహీన వర్గాల హక్కులకై పోరాడిన సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే...

సమాజంలో పూలే పాత్ర కీలకం టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి.

సదాశివపేట ( గాండీవం దినపత్రిక ) ఏప్రిల్ 11.

సమ సమాజంలో జ్యోతిరావు పూలే కీలక పాత్ర పోషించారని టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం పూలే జయంతి సందర్భంగా మహాత్మ జ్యోతి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ సమాజంలో కులవ్యవస్థ నిర్మూలన,స్త్రీ,పురుషులకు సమాన హక్కుల కోసం పోరాడిన సామాజిక యోధుడు పూలే అని ఆయన సేవలను కొనియాడారు.



## భారతదేశ బహుజన ప్రజానీకం పూలే ఆశయాలను కొనసాగించాలి పాలడుగు శ్రీనివాస్

హైదరాబాద్2025 ఏప్రిల్11(గాండీవం దిన పత్రిక)

1829 లో మహారాష్టలో మాలి కులంలో జన్మించిన జ్యోతిరావ్ పూలే చాల స్వతంత్రమైన సమగ్రమైన, ఆధునికమైన అవగాహన ఉన్న సంఘ సంస్కర్త. మహారాష్టలో అనుగారిన మాలి కులంలో పుట్టిన జ్యోతిరావ్ పూలే కుల వ్యవస్థ క్రూరత్వానీ అనుభవపూర్వకంగ అనుభవించారు.శూద్రు సమాజముపై, అనుగారిన మహిళలపై మనువాద బ్రాహ్మనిజం కోరలు చాచుతున్న ఆ రోజుల్లోనే ఒక శుద్ర వనిత అయిన సావిత్రి బాయిపూలే నీ భారతదేశ మొట్టమొదటి ఉపధ్యాయురాలిగ అందించిన ఘనత జ్యోతిరావ్ పూలేది.భారతదేశములో కులరహిత సమాజముకై కలలు కన్న మహనీయులల్లో పూలే ఒకరు మహనీయుల స్ఫూర్తిగానే భారతదేశ బహుజన ప్రజానీకం అడుగులు వేసి వారి ఆశయాలను కొనసాగించాలి అని పూలే 189 వ జయంతి కార్యక్రమములో పాల్గొన్న ఉస్మానియా యూనివర్సిటీ పరిశోదక విద్యార్థి నాయకులు పాలడుగు శ్రీనివాస్ భారత బహుజన ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు.పాలడుగు శ్రీనివాస్ పరిశోదక విద్యార్థి నాయకులు ఉస్మానియా యూనివర్సిటీ



## విద్యుత్ లేక 24 గంటలు దాటిన పట్టించుకోని విద్యుత్ అధికారులు.

గద్వాల్ గాండీవం పత్రిక ఏప్రిల్ 11

జోగులాంబ గద్వాల జిల్లా నది అగ్రహారంలో ఒక నివాసానికి 24 గంటలనుండి కరెంటు లేదని అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోని లైన్మెన్.విద్యుత్ సరఫరా లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ఆ కుటుంబ సభ్యులు. నెల వచ్చిందంటే చాలు బిల్లు మాత్రం తప్పక చెల్లించాల్సిందే విద్యుత్ పొయ్యి 24 గంటలు కాస్తున్న మాత్రం విని వినట్టుగా వివరిస్తున్న ఏఈ మరియు లైన్మెన్..సమర్థ అధికారులు ఇలాంటి లైన్మెన్ పై చర్యలు తీసుకొని వెంటనే మరమ్మతులు చేయించాలని వారు డిమాండ్ చేస్తున్నారు......



## ఈనెల 14న జరుగబోయే రన్ ఫర్ అంబేద్కర్ కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించిన కొండాపురం జగన్..

(సంగారెడ్డి జిల్లా గాండీవం పత్రిక ఏప్రిల్ 11)

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకొని ఈనెల 14వ తేదీన నిర్వహించనున్న రన్ ఫర్ అంబేద్కర్ కార్యక్రమనికి సంబంధించిన కరపత్రాన్ని తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్ ఆవిష్కరించారు..ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రన్ ఫర్ (అంబేద్కర్ పరుగు) కార్యక్రమాన్ని 14వ తేదీ ఉదయం 6:30 గంటలకు %×దీ% నుండి పాత బస్టాండ్ అంబేద్కర్ వరకు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని అన్నారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ పారితోస్ పంకజ్ విచ్చేయుచున్నారు అని అన్నారు.. నేటి యువత అంబేద్కర్ గారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని చెడు వ్యసనాలను దూరంగా ఉండి విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ ఈ రన్ ను నిర్వహిస్తున్నామని అన్నారు.. యువకులు వివిధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతున్నాం అని అన్నారు...ఈ కార్యక్రమంలో కొండాపురం జగన్ తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి దమ్మగల మురహరి, జిల్లా కార్యదర్శి జెల్ల సురేష్, ఎంబీసీ జిల్లా అధ్యక్షుడు హనుమంతు, జిల్లా దళిత సంఘాల నాయకులు మన్నె యాదగిరి, కట్టెల సదానందం, ప్రకాష్, పోతురాజ్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు..





# జిల్లా కేంద్ర రూపు రేఖలు మారుస్తా

**జిల్లాలో ఎఏఎస్, ఐపిఎస్ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు కృషిబిసి భవన సముదాయాన్ని జాగ్రత్తగా సద్వినియోగం చేసుకోవాలిమహాత్మా జ్యోతిరావు పూలేకు ఘనంగా నివాళులులి**

**రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు. శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్**

**అమరావతి గాండీవం పత్రిక ఏప్రిల్ 11**



జిల్లా కేంద్ర రూపు రేఖలు మారుస్తానని రాష్ట్ర వ్యవసాయం, మార్కెటింగ్, పశు సంవర్ధక, సహకార, డైయిరీల అభివృద్ధి, మత్స్య శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతోత్సవం సందర్భంగా శుక్రవారం పొన్నాడ బ్రిడ్జి వద్ద ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి ఆయన పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ లు, బిసి సంఘం నాయకులు మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వాంబే కాలనీ వద్ద రూ.5 కోట్లుతో నిర్మించిన వెనుకబడిన తరగతుల సంక్షేమ భవన సముదాయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతోత్సవం రోజున 5 కోట్ల రూపాయలతో నిర్మించిన బిసిల భవన సముదాయాన్ని ప్రారంభించడం ఒక గొప్ప శుభపరిణామన్నారు. స్వాతంత్ర్య వచ్చిన తర్వాత వచ్చే సమస్యలను ముందుగానే ఆయన గుర్తించిన మహనీయులన్నారు. నేటి తరం ఆయన ఆశయాలను కొనసాగించి ముందుకు తీసుకువెల్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించినట్లు చెప్పారు. పదవుల్లో ఉన్నప్పుడు పనులు చేపడితే అవి శాశ్వతంగా ఉంటాయని, తాను మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ప్రతీ శాఖలను శాశ్వత పనులు, ప్రజలకు ఉపయుక్తమైన పనులు చేపట్టినట్లు వివరించారు. యువజన సర్వీసుల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలో 175 స్టేడియంలో మంజూచేసినట్లు పేర్కొన్నారు. ట్రాన్స్ పోర్ట్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రమంతా ఒకే నంబర్ ఎపి 39 తీసుకురావడమైనదని, బిసి శాఖ మంత్రిగ ఉన్న సమయంలో రాష్ట్రంలో బిసి రెసిడెన్షియల్ స్కూల్స్ 65 మంజూరు చేయగా జిల్లా కు 6 మంజూరు చేయడమైనదని టెక్కలి నియోజకవర్గానికి రెండు రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేసినట్లు వివరించారు. 13 జిల్లా కేంద్రాల్లో బిసి సంక్షేమ భవనాలు మంజూరు చేసి ఒక్కో భవనానికి 5 కోట్ల రూపాయలు మంజూరు చేసిన్నట్లు చెప్పారు. ఇదే భవన సముదాయంలో పైన రెండు రూంలు ఏర్పాటు చేసి ఐఏఎస్, ఐపిఎస్ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు సంబంధించిన మంత్రితో మాట్లాడుతానన్నారు. ప్రక్కనే ఖాళీగా ఉన్న స్థలంలో ఓపెన్ ఆడిటోరియం ఏర్పాటు చేస్తే వివాహాలు చేసుకోవచ్చున్నారు. డబ్బులు చెల్లించలేని పేద బిసి ప్రజలు పెళ్ళిల్లు చేసుకునే వారికి ఇస్తే ఆశయం సార్ధకమవుతుందన్నారు. నిర్వహణ ఔట్ సోర్సింగ్ కు ఇవ్వమని కలెక్టర్ కు సూచించారు. గత టిడిపి ప్రభుత్వం హయాంలో బిసిలు కోరుకున్న వస్తువులు తీసుకున్నట్లు చెప్పారు. ఆ వస్తువులు గొడౌన్స్ ఉంచితే వాటిని గత ప్రభుత్వం బిసిలకు పంపిణీ చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గొడౌన్స్ తెరచి చూస్తే వస్తువులన్నీ పాడైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమం పున:ప్రారంభిస్తామన్నారు. బిసిల కోసం అమలు చేసే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం బాగోలేపోతే కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని అనుకున్నానని, ఆ బాధ్యతను సంబంధిత వర్గానికి అప్పగించి ఈ నెల 14వ తేదీన కాంస్య విగ్రహాన్ని ప్రారంభిస్తామన్నారు. మార్కెట్ లో సమూల మార్పులతో రూపు రేఖలు మారుస్తామన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని అధునాతన సౌకర్యాలతో పిపిపితో నిర్మిస్తామన్నారు. పి-4 ను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. పాఠశాలలపై ప్రతీ గ్రామంలో చర్చ జరగాలని, పేద విద్యార్ధులకు ఆర్ధిక సహాయం అందించేందుకు సహకరించాలని కోరారు. జిల్లా ఆర్ధికంగా వెనుకబడిన జిల్లా అని, అన్ని వనరులు ఉన్నప్పటికీ జిల్లా అభివృద్ధి జరగడం లేదని తెలిపారు. అభివృద్ధి చేస్తామంటే ధర్నాలు చేస్తారన్నారు. జిల్లా అన్ని జిల్లాలతో పోటీ పడాలని అందుకు అందరూ తమవంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా బిసి భవన సముదాయాలను ప్రారంభించుకోవడం గొప్ప శుభపరిణామన్నారు. అప్పటి టీడీపీ ప్రభుత్వం హయాంలో శంఖు స్థాపన చేసిన మంత్రి తిరిగి అదే మంత్రి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందన్నారు. బిసి సంక్షేమ శాఖకు ఇది గొప్ప ఆస్తి అన్నారు. దీనిని జాగ్రత్తగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా బిసిలకు ఆయన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వచ్చిన వెంటనే భవన నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. కార్పొరేట్ కళ్యాణ మండపాలకు దీటుగా బిసిల భవనం నిర్మించినట్లు పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జన్మదినాన్ని స్మరించుకొని ఈ దినాన్న బిసి సంక్షేమ సముదాయ భవనం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక న్యాయం కోసం పోరాడిన మహాత్ములని చెప్పారు. భావితరాలకు ఆయన ఆశయాలను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. నరసన్నపేట శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని వివరించారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని ఆయన కోరారు. బిసిల అభివృద్ధికి రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ మహిళలకు ఒక ప్రత్యేక పాఠశాలను పూణేలో ఏర్పాటు చేసి తన భార్య అయిన సావిత్రి భాయి పూలేకు విద్య నేర్పించి ఆమెనే ఉపాధ్యాయురాలినిగా చేసిన మహనీయులన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని ఆమె ఆశయాలను కొనసాగించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా బిసిలకు ఆయన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్డీఓ కె. సాయి ప్రత్యూష మాట్లాడుతూ ఆరోజు చేసిన త్యాగాలను నేడు ఆ ఫలాలు అనుభవిస్తున్నట్లు చెప్పారు. బడుగు, బలహీన వర్గాల వారికి ఎన్నో చట్టాలు చేసిన మహనీయులన్నారు. శాసన మండలి మాజీ సభ్యులు పీరుకట్ల విశ్వప్రసాద్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతోత్సవం సందర్భంగా బిసిల భవన సముదాయాన్ని ప్రారంభించడం గొప్ప శుభపరిణామన్నారు. భవనాన్ని గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన పూర్తి చేయకపోవడం వలన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బిసి భవన సముదాయాన్ని పూర్తి చేసి ప్రారంభించినట్లు వివరించారు. మున్సిపల్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు పైడిశెట్టి జయంతి మాట్లాడుతూ రోజుల్లో ఆయన భార్య సావిత్రి భాయి పూలే బాలికల విద్య కోసం పాఠశాలను ప్రారంభించినట్లు చెప్పారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళులన్నారు. బిసి కాళింగ కార్పొరేషన్ ఛైర్మన్ రోణంకి కృష్ణమూర్తి నాయుడు, బిసి, ఎసిల సంఘాల నాయకులు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలని చెప్పారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన కృషి చేసినట్లు పేర్కొన్నారు. భవన సముదాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంత్రి చేతుల మీదుగా ఆస్తుల పంపిణీ458 మంది లబ్ధిదారులకు రూ.8,50,05,000/- చెక్కును లబ్ధిదారులకు మంత్రి అందజేశారు.

**వివరాలు:**

బిసి స్వయం ఉపాధి పథకం కింద 435 మందికి రూ.8,05,05,000/- లు, జనరిక్ మెడికల్ షాపులు - 1కు రూ.8 లక్షలు, మేదర, కుమ్మరి/శాలివాహన ఒకరికి లక్ష రూపాయలు, కాపు (తెలగ, బలిజ, ఒంటరి) 21 మందికి 36 లక్షల రూపాయలు లబ్ధిదారులకు అందజేశారు. సమావేశానికి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమానికి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్, ఆర్డీఓ కె. సాయి ప్రత్యూష, బిసి సంక్షేమ శాఖ అధికారి అనూరాధ, బిసి కార్పొరేషన్ ఇడి గడ్డెమ్మ, తహసీల్దార్ గణపతిరావు, శాసన మండలి మాజీ సభ్యులు పీరుకట్ల విశ్వప్రసాద్, మున్సిపల్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు పైడిశెట్టి జయంతి, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పిఎంజె బాబు, బిసి, ఎస్సీ, మైనార్టీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బహుజన సంఘర్షణ సమితి అధ్వర్యం లో జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు... పాల్గొన్న నాయకులు అధికారులు ...

**సంగారెడ్డి జిల్లా గాండీవం పత్రిక ఏప్రిల్ 11**

ఝరాసంగం మండల కేంద్రం లో జరిగిన మహాత్మా జ్యోతి రావు పూలె జయంతి సందర్భంగా మహాత్మా జ్యోతి రావు పూలె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన బహుజన, సంఘర్షణ నాయకులు ఈ సందర్భంగా ఝరాసంగం ఎంపిడిఓ సుధాకర్ బహుజన సంఘర్షణ సమితి అధ్యక్షులు చింతల్ గట్టు శివరాజ్ మాట్లాడుతూ, స్వాతంత్రానికి పూర్వం వంద ఏబై ఏండ్ల క్రితమే జ్యోతి రావు పూలె బహుజనులకు సామాజిక న్యాయం కోసం స్త్రీ విద్య మరియు సమానత్వం కోసం అగ్రకులాల వారి తో పోరాటం చేసి బహుజన వర్గాల సామాజిక హక్కులు కాపాడిన మహనీయుడు జ్యోతి రావు పూలె అన్నారు. ఆయన ఆశయాల సాధనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపులలో, సామాజిక న్యాయం కోసం బహుజనుల విద్య ఉపాధి అవకాశల కోసం బడ్జెట్ లో అధిక నిధులు కేటాయింపులు చేసి రాజ్యాంగ ఫలాలు, చట్ట బద్దంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చుడాలని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో ఎంపీడీఓ సుదాకర్, సమత సైకిక్ దళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలరాజ్,మాజీ ఎంపీటీసీ %ఎష్ట్ర% రాజ్‌కుమార్,అడ్వాకేట్ షకీల్, పెన్ గన్ ఎడిటర్ రాయికోటి నర్సింలు, బహుజన సంఘర్షణ సమితి అధ్యక్షులు చింతలగట్టు శివరాజ్, బహుజన నాయకులు జాగృతి అధ్యక్షులు ముదిరాజ్ పాండు, సి హెచ్ దత్తు, కొల్లూర్ గ్రామ అధ్యక్షులు దప్పుర్ సంగమేష్,బోజ్యానాయక్ తండా అధ్యక్షులు సుబాష్,సామాజికవేత్త దన్‌రాజ్ గౌడ్, 24 న్యూస్ మీడియా దిగంబర్,నాయకులు అమృత్, ప్రవీణ్,రవి విద్యాసాగర్,ఉపేందర్ మరియు ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది మరియు వివిధ పార్టీ నాయకులు,వివిధ సంఘనాయకులు తధితరులు పాల్గోని మహాత్మ జ్యోతి రావు పూలే గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు...



## అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడు మహాత్మా జ్యోతిబాపూలే:ఆత్రం సుగుణక్క

**ఉట్నూరు గాండీవం పత్రిక ఏప్రిల్ 11**

బజార్హత్నూర్: అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడు మహాత్మా జ్యోతిబాపూలే అని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంటు ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క అన్నారు.శుక్రవారం మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతిని పురస్కరించుకొని బజార్హత్నూర్ మండలం జాతర్ల గ్రామంలో మాజీ ఎంపీ సోయం బాపూరావు, మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు, కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ లతో కలిసి మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి సుగుణక్క పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం ఇచ్చిన మహా నాయకుడు అన్నారు.ఆయన ఆడపిల్లల చదువు కోసం తన జీవితాన్ని అంకితం చేశాడన్నారు. సత్యశోధక సమాజం ద్వారా నిరుపేదలకు వివాహాలు జరిపించాడన్నారు. ఎన్నో పాఠశాలలు వసతి గృహాల ద్వారా అనేక మంది విద్యార్థుల జీవితాలలో వెలుగును నింపిన మహనీయుడు అని, మహిళా విద్యకు అయన ఆయన చూపిన మార్గమే ఈనాటి అభివృద్ధికి మూలాధారంగా నిలుస్తుంద న్నారు.ఈ కార్యక్రమంలో బోథ్, ఇచ్చోడ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బొడ్డు గంగారెడ్డి, సత్యవతి-కోటేష్,మండల అధ్యక్షుడు జల్కె పాండు రాంగ్, మాజీ జడ్పిటిసి మల్లెపూల నర్సయ్య,పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ యువ వికాస పథకంలో వ్యవసాయ రంగానికి పెద్దపీట?

**హైదరాబాద్2025ఏప్రిల్ 11 (గాండీవం దిన పత్రిక)**

రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల వర్గాల యువత సొంతంగా ఉపాధి పొందేందుకు ఆర్థిక సహాయం చేసే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించింది.ఈ పథకం ద్వారా యువత కు వారు కోరుకున్న రంగా ల్లో ఉపాధి పొందేందుకు రాయితీతో కూడిన రుణా లను గరిష్టంగా రూ.4లక్షల వరకు అందించనుంది. దీంతో భారీ సంఖ్యలో నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు చేసుకుంటు న్నారు.రాజీవ్ యువ వికాసం పథకం కింద రాష్ట్ర వ్యాప్తం గా సుమారు రూ.6వేల కోట్లతో దాదాపు 5లక్షల మంది నిరుద్యోగ యువత కు రుణాలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మేరకు ఇటీవల బడ్జెట్ లో నిధులనుసైతం కేటాయించింది.21 నుంచి 60ఏళ్లలోపు వారు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు. గ్రామీణ ప్రాంతంలో వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలలోపు ఉండాలి. అదే పట్టణ ప్రాంతంలో వార్షిక ఆదాయం రూ.2లక్షల లోపు ఉండాలి.రాజీవ్ యువ వికాసం పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లోని లబ్ధిదారులకు మరింత మేలుచేకూర్చేలా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పథకం లబ్ధిదారులు వ్యవసాయ యంత్ర పరికరాలు పొందేందుకు రుణసాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.నిర్ణీత రుణసాయానికి అనువైన యంత్ర పరిక రాలపై ప్రతిపాదనలు ఇవ్వాలని వ్యవసాయ శాఖను ఆదేశించింది. దీనికి అనుగుణంగా అధికారులు ప్రభుత్వానికి జాబితా పంపించారు.డ్రోన్లు, చిన్న ట్రాక్టర్లు, రొటోవేటర్లు, ప్యాడిబేలర్లు, కాటన్ ష్రెడ్డర్లు, బూమ్ స్ప్రేయర్, సీడ్-ఫెర్టిలైజర్ డ్రిల్, బండ్ ఫోర్మర్, డిస్క్ హారో, పవర్ వీడర్, బ్యాటరీ ఆపరేటెడ్ స్ప్రేయర్, ఆటో ఆపరేటెడ్ నాగళ్లు, మల్చింగ్ మెషిన్లు తదితరాలు పంపిణీకి అనువుగా ఉంటాయని వ్యవసాయశాఖ నివేదిక అందించింది.వ్యవసాయ రంగానికి యంత్ర పరికరాల అవసరం, డిమాండ్ దృష్ట్యా వాటిని రాజీవ్ యువవికా సంలో చేర్చడం జరిగిందని బీసీ కార్పొరేన్ ఎండీ మల్లయ్య బట్టు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నివాసం ఉండే యువత ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తుంటారు.ఈ క్రమంలో ఎక్కువ మంది సాగు సమయంలో ఉపయోగించే యంత్ర పరిక రాలకోసం దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో వారికి లబ్ధి చేకూర్చేలా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.



## నేడు పొలాసలో లక్ష్మీ సరస్వతి హావనం

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 11 గాండీవం**

జగిత్యాల రూరల్ మండలం పొలాస 108 శ్రీ చక్ర సహిత శ్రీ లలితామాత దేవాలయంలో శనివారం యజ్ఞం నిర్వహిస్తున్నామని ఆలయ ఫౌండర్, చైర్మన్ చెల్లం స్వరూప తెలిపారు. ప్రతి పౌర్ణమి నాడు హెూమ యజ్ఞం కార్యక్రమాలు నిర్వహిస్తానున్నామని స్వరూప అన్నారు.శ్రీమాన్ నంబీ వేణుగోపాలచార్య కౌశికమంగళసాషణమూలచే బ్రహ్మర్శి తీగుళ్ల విషు శర్మ పర్యవేక్షణలో శ్రీ లలితా మూలమంత్ర సహిత లక్ష్మీ సరస్వతి హావనం పౌర్ణమి సందర్భంగా నేడు ఉదయం 9గంటల నుండి 12 వరకు కార్యక్రమం ఉంటుందని స్వరూప వివరించారు. భగవత్ బంధువులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని అమ్మవార్ల కృపకు పాత్రలు కాగలరని స్వరూప కోరారు.

## ఛలో వరంగల్ 27 ఏప్రిల్

**గాండీవం పత్రిక పటాన్చెరువు**

గౌరవ బి ఆర్ స్ పార్టీ అధ్యక్షులు కెసిఆర్ గారి ఆధ్వర్యంలో 10 లక్షల మంది తో భారీ భహిరంగా సభకు జిన్నారం మండలం లో వాల్ పెయింట్ ను ప్రారంభించిన పఠాన్ చెరువు నియోజకవర్గం ఇంచార్జి ఆధార్ష్ రెడ్డి గారు ఈ కార్యక్రమనికి హాజరైనా కోలన్ బల్ రెడ్డి గారు, మెట్టు కుమార్ గౌడ్ గారు, జిన్నారం వెంకటేష్ గౌడ్ గారు, జిన్నారం మండలం తాజా మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, నాయకులు కార్యకర్తలు హాజరైనారు



## సమానత్వం కోసం పోరాడిన తత్వవేత్త జ్యోతిబాపూలే..

**:-పోరాటానికి బాటలు వేసిన మహనీయులు**

**:- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లల బాలకృష్ణ..**

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 11 గాండీవం**


భారతీయ సామాజిక తత్వవేత్త మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటి సభ్యులు లెల్లల బాలకృష్ణ పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం బాలకృష్ణ మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలే 19వ శతాబ్దంలో గొప్ప సంఘసంస్కర్తల్లో అగ్రగణ్యుడని, మహిళా, బీసీ, ఎస్సీ, ఎస్టీల విద్యకు కృషి చేసిన గొప్పవ్యక్తి అని కొనియాడారు. సామాజిక దార్శనికుడిగా, సంఘ సంస్కర్తగా వర్ణవివక్ష వ్యతిరేక పోరాటానికి బాటలు వేసిన మహనీయుడన్నారు.మనుషులంతా అన్ని రంగాల్లో సమానత్వంతో జీవించాలని, ఆధిపత్య విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారపోసిన సామాజిక తత్వవేత్త అని, వివక్ష లేని సమానత్వ సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. మూడ నమ్మకాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమం చేసారని, జనాభా ప్రతిపాదికన ఉద్యోగాలు ఇవ్వాలని బ్రిటిష్ ప్రభుత్వానికి సూచించిన మహనీయుడన్నారు.నేడు దేశంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు పేద, మధ్యతరగతి వారికి విద్య, ఉపాధిని దూరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పాలని చూస్తున్నాయని, ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బం గడుపుతున్నాయని విమర్శించారు. మతాన్ని రెచ్చగొడుతూ పిల్లలకు విద్యను దూరం చేసే కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. ఈ రోజు పూలే జయంతి నుండి బీఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 వరకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మునవాద, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా, సామాజిక న్యాయ కోసం పోరాడాలని పార్టీ శ్రేణులకు, ప్రజలకు విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, జిల్లా కమిటీ సభ్యులు జి.తిరుపతి నాయక్, బచ్చల వినోద్, మహిపాల్ నాయక్, నాయకులు వెంకట చారి వినోద్ లు తదితరులు పాల్గొన్నారు.



## రజతోత్సవ సభకు
## పట్నం అవినాష్ రెడ్డి రూ.25 లక్షల విరాళం
### కేటీఆర్ కు చెక్కు అందించిన అవినాష్

**హైదరాబాద్ 20 25 ఏప్రిల్ 11 గాండీవందిన పత్రిక**

బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా ఈనెల 27 న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో నిర్వహించే రజోతోత్సవ సంబురం సభకు పార్టీ రంగారెడ్డి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పట్నం అవినాష్ రెడ్డి తన వంతు సహకారాన్ని అందిస్తున్నారు. ఇందులో భాగంగా తన వంతుగా పార్టీ కోసం రూ. 25 లక్షల చెక్కును ఆయన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుకు అందించారు. ఈ సందర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అవినాష్ రెడ్డిని అభినందించారు.పార్టీ కార్యకర్తగా కెసిఆర్ అడుగుజాడల్లో నడుస్తూ కేటీఆర్, హరీష్ రావు, సబిత ఇంద్రారెడ్డి,పట్నం నరేందర్ రెడ్డి,కార్యకర్తల తదితరుల తో కలిసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అవినాష్ రెడ్డి అన్నారు.



## యాలం నర్సింహరావు ను పరామర్శించి 20 వేల ఆర్థిక సాయం అందించిన
### మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క

**హన్మకొండ గాండీవం పత్రిక ఏప్రిల్ 11 :**

యాలం నర్సింహరావు ను పరామర్శించి 20 వేల ఆర్థిక సాయం అందించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క హన్మకొండ లో ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు మోట్లగూడెం గ్రామానికి చెందిన యాలం నర్సింహారావు మాక్స్ కేర్ హాస్పటల్ లో చికిత్స పొందుతుండగా వారిని పరామర్శించి 20 వేల ఆర్థిక సాయం అందించి డాక్టర్లను మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క



## సమానత్వం కోసం పోరాడిన తత్వవేత్త జ్యోతిబా పూలే..
### ఆయన ఆశయాలు స్ఫూర్తిదాయకం ...
### నీలం మధు ముదిరాజ్..
### చిట్కుల్ లో ఘనంగా జ్యోతిబా పూలే జయంతి..

**పటాన్చెరు 2025 ఏప్రిల్ 11(గాండీవం దిన పత్రిక)**

మనుషులంతా అన్ని రంగాల్లో సమానత్వంతో జీవించాలని, ఆధిపత్య విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారపోసిన భారతీయ సామాజిక తత్వవేత్త, బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే అని ఆయన ఆశయాలు, కార్యాచరణ నేటికీ స్ఫూర్తిదాయకమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. చిట్కుల్ లోని ఎన్ఎంఆర్ క్యాంప్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూలె చిత్ర పటానికి నీలం మధు పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక దార్శనికుడుగా, సంఘ సంస్కర్తగా, వర్ణ వివక్ష వ్యతిరేక పోరాటానికి బాటలు వేసిన మహనీయుడు పూలే అన్నారు. వివక్షలేని సమానత్వ సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గొప్ప సామాజిక తత్వవేత్త జ్యోతిబా పూలే అని కొనియాడారు. పూలే ఆశయాలు, ఆశలకు అనుగుణంగా సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారని స్పష్టం చేశారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా దశాబ్దాలుగా ప్రజల న్యాయబద్ధ డిమాండ్ లైన బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..





## ప్రైవేట్ పాఠశాలలో రుతుక్రమం ఆగిపోయిన
## 8వ తరగతి బాలికను పరీక్ష కోసం తరగతి గది బయట కూర్చోబెట్టారు.

**హైదరాబాద్2025 ఏప్రిల్11**
**(గాండీవం దిన పత్రిక)**

పిల్లల ఉచిత మరియు నిర్బంధ విద్య హక్కు చట్టం, 2009లోని సెక్షన్ 17 ప్రకారం పాఠశాల ప్రిన్సిపాల్‌పై పాఠశాల కరస్పాండెంట్ సస్పెన్షన్ ఉత్తర్వు జారీ చేశారు.కోయంబత్తూరు జిల్లాలోని ఒక ప్రైవేట్ పాఠశాల బుధవారం 8వ తరగతి విద్యార్థిని తన రుతుక్రమంలో ఉండటంతో తరగతి గది వెలుపల వార్షిక పరీక్ష రాయించింది. విద్యార్థిని మెట్లపై కూర్చుని పరీక్ష రాస్తున్న వీడియోను ఆమె తల్లి రికార్డ్ చేసింది, ఇది సోషల్ మీడియాలో వైరల్ అయింది, దీనితో విచారణకు దారితీసింది.బాధితురాలు పొల్లాచ్చి సమీపంలోని సెంగుట్టాయిపాళయంలోని మెట్రిక్యులేషన్ పాఠశాల విద్యార్థిని. ఈ వారం రెండు పరీక్షలు జరగనున్నందున, ఆమె తల్లిదండ్రులు ఆమె సౌకర్యం కోసం తరగతి గదిలో ప్రత్యేక డెస్క్‌ను కోరినట్లు వర్గాలు తెలిపాయి. అయితే, సోమవారం, ఆమెను పరీక్ష రాయడానికి తరగతి గది వెలుపల మెట్లపై కూర్చోమని అడిగారు. బుధవారం ఆమె తల్లిదండ్రులు పాఠశాలను సందర్శించినప్పుడు, వారు మళ్ళీ ఆమె మెట్లపై పరీక్ష రాస్తున్నట్లు కనుగొన్నారు. తల్లి రికార్డ్ చేసిన వీడియోలో, ప్రిన్సిపాల్ తనను బయట కూర్చోమని ఆదేశించాడని విద్యార్థిని చెబుతున్నట్లు వినబడింది.మెట్రిక్యులేషన్ స్కూల్స్ డైరెక్టర్ ఎ. పళనిసామి మాట్లాడుతూ, "ప్రధాన విద్యా అధికారి విచారణ నిర్వహిస్తున్నారు. నివేదిక అందిన తర్వాత తగిన చర్యలు తీసుకుంటారు. ప్రైవేట్ పాఠశాలల కోసం జిల్లా విద్యా అధికారి పాఠశాల యాజమాన్యం నుండి వివరణ కూడా కోరింది" అని అన్నారు.గురువారం ప్రాథమిక విచారణ నిర్వహించిన అసిస్టెంట్ పోలీస్ సూపరింటెండెంట్ శ్రుష్టి సింగ్ వ ఇలా అన్నారు: "ఏప్రిల్ 6వ తేదీ సాయంత్రం 5:30 గంటల ప్రాంతంలో విద్యార్థి తల్లి క్లాస్ టీచర్‌కు ఫోన్ చేసి ప్రత్యేక సీటింగ్ ఏర్పాట్లు కోరింది. క్లాస్ టీచర్ తల్లిని ప్రిన్సిపాల్‌తో మాట్లాడమని కోరినట్లు సమాచారం."ఏప్రిల్ 7, సోమవారం, తన కుమార్తెను దింపుతున్నప్పుడు, తల్లి ప్రిన్సిపాల్‌ను కలిసి, ఇన్ఫెక్షన్లను నివారించడానికి ప్రత్యేక ఏర్పాటు చేయాలని కోరింది. ఆమె వెళ్ళిన తర్వాత, విద్యార్థిని పరీక్ష రాయడానికి తరగతి గది వెలుపల కూర్చోబెట్టారు. ఆ సాయంత్రం, ఆమె ఇంటికి తిరిగి వచ్చి నేలపై కూర్చోవడం వల్ల కాళ్ళ నొప్పి ఉందని ఫిర్యాదు చేసింది. మరుసటి రోజు ఆమె రివిజన్ తరగతికి హాజరు కాలేదు మరియు బుధవారం మరొక పరీక్ష రాయడానికి తిరిగి వచ్చింది. బంధువులలో ఒకరు ఆమె కాంపౌండ్ గోడ గుండా బయట కూర్చోవడం గమనించి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. తల్లి పాఠశాలకు వెళ్లి సంఘటన యొక్క వీడియోను రికార్డ్ చేసింది."ఇంకా అధికారికంగా ఫిర్యాదు అందలేదని, అది అందిన తర్వాత నిష్పాక్షికమైన దర్యాప్తు జరుగుతుందని ఆమె తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ పిల్లల ఉచిత మరియు నిర్బంధ విద్య హక్కు చట్టం, 2009లోని సెక్షన్ 17 ప్రకారం పాఠశాల ప్రిన్సిపాల్‌పై సస్పెన్షన్ ఉత్తర్వు జారీ చేశారు, ఇది పిల్లలపై శారీరక లేదా మానసిక వేధింపులను నిషేధించింది.బాలిక తండ్రి గురువారం నేగామం పోలీసులకు ఫిర్యాదు చేశారు, దాని ఆధారంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. ఆనంది, ఆఫీస్ అసిస్టెంట్ శాంతి, కరస్పాండెంట్ తంగవేల్పాండియన్‌లపై కేసు నమోదు చేశారు.షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల (అత్యాచారాల నివారణ) చట్టం, 1989 లోని సెక్షన్లు 3(1) (%తీ%) మరియు 3(1) (%ఓ్ఝు) (ఙ%) కింద వారిపై నేరాలు నమోదు చేయబడ్డాయి %ళి%ఆ బాలిక షెడ్యూల్డ్ కులానికి చెందినది%ఠి.%బాలిక తల్లి తనపై జరిగిన అనుచిత ప్రవర్తనను ప్రశ్నించినప్పుడు, ముగ్గురు నిందితులు ఆమెను కులం పేరుతో అవమానించారని తల్లిదండ్రుల పిటిషన్‌లో పేర్కొన్నారు.బి"బిబి తల్లిదండ్రులం ఐక్యత ను చాటుదాం.. పిల్లల కు ఉన్నత విద్య అందిద్దాం..అక్షరం ఓ ఆయుధం... ఇదేమా పిల్లల భవిష్యత్ .. భవితవ్యం..".




## జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో ఏసీబీ అధికారుల దాడులు.

**గాండీవం తెలుగు దినపత్రిక**

%ట్రెజరీ ఆఫీసు లో పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ రఘు రూ. 7 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ ఆఫీసర్లు.ఓ వ్యక్తికి సాంక్షన్ చేసిన డబ్బులకు ప్రతిఫలంగా లంచం ఇవ్వాలని డిమాండ్ చేసిన సీనియర్ అసిస్టెంట్ రఘు. నిత్యం వేధింపులకు గురి చేయడంతో ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు.



## నయీం కేసులో దూకుడు పెంచిన ఈడీ

**తెలంగాణ గాండీవం పత్రిక ఏప్రిల్ 11**

నయీంకు సంబంధించి 35 ఆస్తులు జప్తు చేసేందుకు ఈడీ చర్యలు.35 ఆస్తులను నయీం కుటుంబ సభ్యులు, సన్నిహితుల పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేసినట్లు గుర్తించిన ఈడీ. అక్రమంగా ఈ ఆస్తులను నయీం, తమ కుటుంబ సభ్యుల పేర్ల మీద రిజిస్టర్ చేసినట్లు ఈడీ గుర్తింపు. 2022 మార్చిలో నయీం ఆస్తుల పై మనీ లాండరింగ్ కేసు నమోదు చేసిన ఈడీ. నాటి ఐటీ అధికారులు, సిట్ సమాచారంతో %జుజ×=% నమోదు. %జుజ×=%లో నయీం కుటుంబ సభ్యుల పేర్లను చేర్చిన ఈడీ. నయీం పై ఫిర్యాదు చేసిన భువనగిరిలోని క్రిస్టియన్ గోస్పెల్ మిషన్ సెక్రటరీ ప్రభాకర్. రూ. కోట్ల ఆస్తులు సంపాదించినా %×ు=% ఫైల్ చేయని నయీం కుటుంబసభ్యులు.



## మైతాపూర్ లో పిల్లలకు అక్షరాభ్యాసం అన్న ప్రాసన.

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 11 గాండీవం**

రాయికల్ మండలంలో మైతపూర్ గ్రామంలో మైతాపూర్ 2 సెంటర్ శుక్రవారం రోజున ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు అన్నప్రాసన అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం స్థానిక ఆహార పదార్థాలు చిరుధాన్యాలు ఉపయోగించి అనుబంధం ఆహార వంటకాలను తయారు చేయడం పై ప్రదర్శన చేశారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఇల్లందుల శ్రీనివాస్, ఏఎన్ఎం హేమలత,గ్రామ కార్యదర్శి తొగిటి వేణు,గర్భిణీ బాలింతలు, కిశోర బాలికలు, అంగన్వాడీ టీచర్స్ మమత, శాంత, స్రవంతి,ఆశ వర్కర్లు గంగనర్సు,మమత, తులసి,శంకరమ్మ, పాల్గొన్నారు.



## సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన
### జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపియస్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి గాండీవం తెలుగు దినపత్రిక**

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా, సంగారెడ్డి ఎమ్.ఎల్.ఎ క్యాంపు కార్యాలయం ప్రక్కన వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు సి. దామోదర రాజనర్సింహ గారితో కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపియస్ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే ఒక గొప్ప సంఘ సంస్కర్త, విద్య, మహిళా సాధికారత మరియు అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన న్యాయవాది అన్నారు. ఫులే జీవితం, ఆయన బోధనలు అందరికీ మార్గదర్శకం అని, సమానత్వం, న్యాయం మరియు సామాజిక సామరస్యం యొక్క విలువలను నిలబెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. అటువంటి గొప్ప వ్యక్తులకు నివాళులు అర్పించడం అంటే వారి మార్గాన్ని అనుసరించడం మరియు మెరుగైన సమాజం కోసం పనిచేయడమే అని ఎస్పీ అన్నారు.



## గుండు ఆంజనేయ స్వామి నీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన
### ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి ప్రతినిధి ఎప్రిల్ 11 (గాండీవం)**

గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో శ్రీ గుండు ఆంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అనంతరం భక్తుల సౌకర్యార్థం దేవాలయ ఆవరణలో సుమారు పది లక్షల వ్యయంతో నిర్మించనున్న షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, హనుమాన్ దీక్షాపరులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# హిజాబ్ కోసం వాళ్ళు చేసిన రబస వాళ్ళ జిహాదీల మెడకే ఉచ్చులా మారింది...

**హైదరాబాద్ 2025 ఏప్రిల్ 11**
**(గాండీవం దినపత్రిక)**






ఉడిపిలోని హిందూ దేవాలయాల దగ్గర వార్షిక జాతరల వద్ద ము! .స్లింస్ వ్యాపారం చేయరాదని దేవాలయాల కమిటీల నిర్ణయంతో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయిన ము! .స్లిం వ్యాపారులు మార్చి 30 బుధవారం పెజావర్ మఠంలోని శ్రీరామ విట్టల సభావనంలో పెజావర్ మఠం అధిపతి శ్రీ విశ్వప్రసన్న తీర్థ స్వామీజీని కలుసుకుని తమను దేవాలయాల వద్ద జరిగే జాతరలలో గతంలో లాగానే హిందూ జాతరలలో ఆలయాల దగ్గర వ్యాపారాలు చేసుకునేందుకు అనుమతించాలని స్వామీజీని వేడుకున్నారు..దీనిపై స్పందించిన పరమపూజ్య శ్రీ విశ్వప్రసన్న తీర్థ స్వామీజీ సమాజంలో శాంతియుత జీవనానికి అనుకూలమైన వాతావరణం ఉండాలంటే శాంతి మరియు సామరస్య సహజీవనం చాలా అవసరమని చెప్తూ.. ఈ శాంతి బాధ్యత కేవలం ఒక సమాజానికి భారం కాకూడదని అలాగే కేవలం ఒక సమాజం వల్ల శాంతిని సాధించలేమని అన్నారు..హిందువులమైన మేము చాలా కాలంగా బాధను, వేదననూ అనుభవించాము ఇంకా అనుభవిస్తున్నాము కూడా..అనేక చేదు అనుభవాల కారణంగా హిందూ సమాజం వేదనలో కూరుకుపోతోంది..ఇంత గంభీరమైన విషయాన్ని కొంతమంది మత పెద్దల మధ్య పరస్పర చర్చలతో ఈ సమస్యను పరిష్కరించలేము.. అట్టడుగు స్థాయిలో శాశ్వత పరిష్కారం కనుగొనాలి.. ఒక మత సమూహం నిరంతరం అన్యాయాన్ని ఎదుర్కొన్నప్పుడు దానిలో నిరాశ మరియు కోపం కట్టలు తెంచుకుంటుంది..తీవ్రమైన ఆవేదన చెందిన హిందూ సమాజం మీ యొక్క అన్యాయాలతో విసిగిపోయింది.. మనం వేదికపై కూర్చుని ఈ పరిస్థితికి కారణాలను చర్చించాలి.హిందూ సమాజం నిరంతరం మతపరమైన వివక్ష మరియు హింసకు గురికాకుంటే మళ్లీ సామరస్యం నెలకొంటుందని ఆశ ఉంది..మీవారు చేసిన ఒక దారుణాన్ని మీకు వివరించే ప్రయత్నం చేస్తాను..ఒక హిందూ వితంతువు పశువుల కొట్టంలోని ఆవులన్నీ దొంగిలించబడ్డాయి..చంపివేయబడ్డాయి ..ఆమె జీవనోపాధి ఛిన్నాభిన్నమైంది దానివలన ఆవిడ ఉపాధి కోల్పోయి వీధుల్లోకి నెట్టబడింది..అంతేకాదు ఆవిడ తాను పైకి చెప్పుకోలేని అవమానానికి గురైంది దీనికి కారణం మీ వర్గమే..ఇటువంటి మరియు మరెన్నో క్రూరమైన సంఘటనలు హిందువులలో చాలా బాధను కలిగించాయి.. ఇటువంటి పరిస్తితిలో కేవలం మాటలు రూపంలో పైకి నటిస్తూ చెప్పే శాంతి సహజీవనం మాటలతో ' శాంతిని సాధించలేము అలాగే సహజీవనం ' కూడా సాధ్యం కాదు..మీరు మనఃస్ఫూర్తిగా నోటితో చెప్పేది చేతలలో చూపిస్తే మూడవ వ్యక్తి మధ్యవర్తిత్వం అవసరం లేదు..మీరు చేసిన హిజాబ్ పోరాటం ఫలితంగా మాత్రమే ముస్లిం వ్యాపారుల ఆర్థిక బహిష్కరణ జరిగిందని భావించకండి..హిందూ సమాజం పరమపావన స్థానాలుగా భావించే మఠాలు..దేవాలయాల దగ్గర మీరు హిజాబ్ కు అనుకూలంగా మీరు చేసే వ్యాపారాలు మూసివేశారు..దీనివలన హిందూ సమాజం మరింతగా కోపోద్రిక్తురాలయింది..దీనివలన మీకు జరిగిన నష్టంతో పోలిస్తే హిందూ సమాజం ఎదుర్కొన్న ఇబ్బందులే ఎక్కువ..ఒక ధర్మనిష్ట కలిగిన హిందూ కార్యకర్తను కూడా హిందూ సమాజం కోల్పోయింది..నిజానికి నేను మీకు ఇచ్చే సలహా!! మీరు ఏదైతే సమస్యను ఎదుర్కుంటున్నాము అని భావిస్తున్నారో ఆ సమస్య యొక్క మూల కారణాన్ని పరిష్కరించాలని నేను భావిస్తున్నాను..మీ సమాజం తప్పు చేసిన వారిని ముందు శిక్షించనివ్వండి..అలాగే మీరు ఇతరులకు చేసిన తప్పులను పరిష్కరించండి..మీవారిలో తప్పు చేసిన సభ్యులపై నిరసన తెలియజేయండి..వాళ్ళను ఈసారి ఇదే తప్పు చేయకుండా ఆపండి..ఒకరు చేసే తప్పుడు పనులు మొత్తం సమాజాన్ని ప్రభావితం చేస్తాయి..తప్పులు చేసేవారిని మీ సమాజం అడ్డుకొని ఉంటే హిందూ సమాజానికి ఇంత బాధ ఉండదు..కనుక ముందుగా మీరు మీ సమాజంలో ఎక్కడ తప్పు జరిగిందో దాన్ని సరిదిద్దుకొని సమస్యను పరిష్కరించుకొండని స్వామీజీ వాళ్ళకు మృధువుగానే కఠినంగా తెలియచేసారు..వాహ్!! ఇలాంటి హిందూ స్వామీజీలు కదా మనకు కావాలి..స్వామీజీ తీసుకున్న తన దృఢమైన స్టాండ్ కోసం వారికి పాదాభివందనం..ఇదే కేరళలోనో..ఆంధ్రాలోనో..తెలంగాణలోనో..తమిళనాడులోనో జరిగి ఉంటే, హిందువులుగా మరియు జాతీయవాదులుగా చెప్పుకునే కొందరు మూరు?లు వెంటనే జిహా.డీలు కౌగిలించుకొని...వాస్తవానికి వాళ్ళు బాగున్నారు... అది వాళ్ళ మతం..వాళ్ళ ఆచారాలు వాళ్ళు పాటించుకుంటే తప్పేంటి అని మిగిలిన హిందువులందరినీ హోల్ సేల్ గా పిచ్చోల్లని చేవారు..ఈ యుద్ధంలో ఎలా పోరాడాలో తెలిసిన స్వామీజీ లు ఉన్నారని కన్నడిగులు నిరూపించారు..కన్నడ సోదరులకూ పరమపూజ్య స్వామీజీ శ్రీశ్రీశ్రీ విశ్వప్రసన్న తీర్థుల వారికి సాష్టాంగ ప్రణామం..

## వివాహ వేడుకల్లో పాల్గొన్నా పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి

**గాండివం దినపత్రిక నారాయణఖేడ్ ఏప్రిల్ 11**

జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల పరిధిలోని పుల్కల్ గ్రామ ఆప్తులు పురుషోత్తం పాటిల్ గారి కుమారుని యొక్క వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ నియోజకవర్గం పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో వారితోపాటు జైపాల్ రెడ్డి మెదక్ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ దిగంబర్ రెడ్డి, ఈశ్వరప్ప, మాజీ సర్పంచ్లు,శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు



## గీతంలో సాంకేతికత సాయంతో ఔషధాల ఆవిష్కరణ, అభివృద్ధిపై శిక్షణ

### ప్రధాన శిక్షకులుగా పూణేలోని అడ్వెంట్ ఇన్ఫర్మేటిక్స్ శాస్త్రవేత్తలు

**పటాన్చెరు గాండీవం తెలుగు దినపత్రిక మార్ట్ ఏప్రిల్ 11**

గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో శుక్రవారం అధునాతన సాంకేతికత (మోల్ సాఫ్ట్) సాయంతో ఔషధాల ఆవిష్కరణ, అభివృద్ధిపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 'మాలిక్యులర్ డాకింగ్, వర్చువల్ స్క్రీనింగ్' పేరిట శుక్రవారం నిర్వహించిన ఈ ఒకరోజు కార్యశాలలో ప్రధాన శిక్షకులుగా పూణేలోని అడ్వెంట్ ఇన్ఫర్మేటిక్స్ అప్లికేషన్ సైంటిస్టులు ఆదిత్య మిశ్రా, డాక్టర్ షంషైర్ సింగ్ సర్దార్ వ్యవహరించారు. కంప్యూటేషనల్ డ్రగ్ డిస్కవరీలో పాల్గొనే వారికి ఆచరణాత్మక నైపుణ్యాలను సమకూర్చడం లక్ష్యంగా నిర్వహించిన ఈ వర్క్ షాపులో ఔషధ ఆవిష్కరణ ప్రక్రియలను అనుకరించడానికి, క్రమబద్ధీకరించానికి ప్రముఖ మాలిక్యులర్ మోడలింగ్ సాఫ్ట్ వేర్ మోల్ సాఫ్ట్ వాడకంపై ప్రధానంగా దృష్టి సారించారు. మోల్ సాఫ్ట్ ఐసీఎం సాధనాల కార్యాచరణలపై లోతైన శిక్షణను అందించారు. తద్వారా ఖర్చు తగ్గించడం, సులువుగా వినియోగించడం, ఔషధాభివృద్ధిలో మానవశక్తిని తగ్గించే విధానాలను వారు ప్రదర్శించారు. ఐసీఎం-ప్రో ఇంటర్ ఫేస్, ప్రత్యక్ష ప్రదర్శనల వంటివి ఇందులో పాల్గొన్న వారి అభ్యాస అనుభవాన్ని మరింత మెరుగుపరిచాయి.తొలుత, ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శివకుమార్ అతిథులిద్దరినీ ఆహ్వానించి, సత్కరించారు. పరిశోధనలో అధునాతన కంప్యూటేషనల్ సాధనాలను వినియోగించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. పరిశోధనా నాణ్యత, సామర్థ్యాన్ని పెంచుకోవడానికి ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.డాక్టర్ ఎలగందుల సతీష్, డాక్టర్ విన్యాస్ మాయాస సమన్వయం చేసిన ఈ కార్యశాలలో అధ్యాపకులు, పరిశోధనా విద్యార్థులు దాదాపు 25 మంది చురుకుగా పాల్గొని ఆచరణాత్మక అనుభవంతో పాటు ప్రశంసా పత్రాలను కూడా పొందారు.ఈ చొరవ, ఔషధ శాస్త్రాల రంగంలో ఆవిష్కరణ, ఆచరణాత్మక అభ్యాసాన్ని పెంపొందించడంలో గీతం యొక్క నిబద్ధతను ప్రతిబింబించింది.



## మహాత్మ జ్యోతిబాపూలే స్ఫూర్తితో కుల రహిత సమాజం కోసం కృషి చేద్దాం...

### కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్

**గాండీవం తెలుగు దినపత్రిక**


మహాత్మ జ్యోతిబాపూలే స్ఫూర్తితో కుల రహిత సమాజం కోసం కృషి చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ అన్నారు..సంఘసంస్కర్త సామాజిక తత్వవేత్త మహాత్మ జ్యోతిబాపూలే గారి 198వ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు..ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ కలరహిత సమాజం కోసం మనువాదంపై ఉక్కు పిడికిలి బిగించి పోరాడిన యోధుడు పూలే అని అన్నారు.. చదువుతోనే సమాజం మార్పుకు దోహదపడుతుంది అని అయన ముందుగా బాలికలకు పాఠశాలలు పెట్టి పాలకులు విద్యా వైద్యం పట్ల నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు.. మనుషులను మనుషులుగా చూడలేని మనువాదం పై పోరాటంతో పూలే నిజమైనా నివాళులు అర్పించడం అవుతుందని అన్నారు..ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి శివకుమార్ న్యాయవాది సుభాష్ జిల్లా సహాయ కార్యదర్శులు ప్రవీణ్ దాస్ జిల్లా కమిటీ సభ్యులు కొత్తపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు...



## ఏడూళ్ళ బయ్యారంలో కత్తితో దాడికి పాల్పడ్డ యువకుడు

**గాండీవం తెలుగు దినపత్రిక**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం గ్రామంలో రైతు వేదిక సమీపంలోని బూర బతకయ్య గౌడ వృత్తి కొంటూ జీవనం కొనసాగిస్తున్నాడు, బుధవారం రాత్రి7:39 సమయంలో బతకయ్య ఇంట్లో కుటుంబ సభ్యులు తూలతో కలిసి భోజనం చేస్తూ ఉండాగ వారి ఇంటికి గొల్ల సామాజిక వర్గానికి చెందిన అరవ. బాబు, అరవ.చిన్ని, అరవ.రమణ, అరవ శ్రీలత హఠాత్తుగా బతకయ్య గృహంలోకి వచ్చి భోజనం చేస్తున్న ప్లేట్లను తొక్కుకుంటూ లోపలికి వచ్చి బతక్కయ్య వాళ్ళ బంధువైన గుండు నాగలక్ష్మి (వయసు 43) పై విచక్షణ రహితంకోల్పోయి కత్తితో పొత్తికడుపులో, ఛాతి పైన పొడిచాడు రక్తస్రావం అవ్వగా ప్రాణాపాయ స్థితిలో సృహకోల్పయి కింద పడిపోయింది. నిధితుడు పొడిచి ఇంట్లో నుండి పారిపోయాడు. వెంటనే అంబులెన్స్ కి ఫోన్ చేసి భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఆమె పరిస్థితి సీరియస్గా ఉందని వైద్యులు తెలిపారు. నిందితుడు పోలీస్ స్టేషన్లో లొంగిపోయాడు.గురువారం రాత్రి బూర బతకయ్య ఆటో లో తన కుమార్తె మరియు తన స్నేహితుడు, స్నేహితుడి పిల్లలు తో కలిసి ఇంటికి తిరిగి వెళ్తుండగా గొల్ల సామాజిక వర్గానికి చెందిన అరవ చిన్ని, గోల్ల వెంకటనారాయణ, కట్టబోయిన సతీష్, కట్టబోయిన అరవింద, కల్లాకుల సత్యనారాయణ, రమణ, కల్లాకుల లక్ష్మం కాంత హత్య ప్రయత్నానికి పాల్పడ్డారు. బతకయ్య తప్పించుకొని పారిపోయాడు అవి సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయని ఆయన తెలిపారు. ఈ విషయం ఎస్సై రాజ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.




## మునిసిపలిటి వద్దు గ్రామ పంచాయతీలు ముద్దు

### జిన్నారం బి ఆర్ స్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా అంబేద్కర్ విగ్రహం కు ఎం ఆర్ ఓ గారికి మరియు ఎం పి డి ఓ గారికి వినతిపత్రం అందజేసినా బి ఆర్ స్ పార్టీ నాయకులు

**సంగారెడ్డి జిల్లా గాండీవం పత్రిక ఏప్రిల్ 11**

ముఖ్య అతిగా విచ్చేసిన పఠాన్ చెరువు బి ఆర్ స్ పార్టీ ఇంచార్జి ఆధార్ష్ రెడ్డి గారు, కోలన్ బల్ రెడ్డి గారు, కార్పెంటర్ మెట్టు కుమార్ యాదవ్ గారు,జిన్నారం వెంకటేష్ గౌడ్ గారు ఈ రోజు జిన్నారం మండలం కేంద్రం లో జిన్నారం మండలం 10 గ్రామలను మునిసిపల్ చేయవద్దు అని బి ఆర్ స్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం కి, %వీ=వా% గారికి మరియు %వీుణూ% గారికి వినతిపత్రం ఇచ్చి %వీుణూ% ఆపీస్ ముందు ధర్నా చేయడం జరిగింది ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతు ఈ నిర్ణయం ను వెంటనే ఆపివేయాలి అని రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేయడం జరిగింది లేని యడల తీవ్ర పరిణామాలు ఉంటాయి అని ఎచరించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిగా పఠాన్ చెరువు నియోజకవర్గం ఇంచార్జి ఆధార్ష్ రెడ్డి గారు, జిన్నారం వెంకటేష్ గౌడ్ గారు, మెట్టు కుమార్ యాదవ్ గారు, కోలన్ బల్ రెడ్డి గారు, మాణిక్ యాదవ్ గారు, జిన్నారం బి ఆర్ పార్టీ అధ్యక్షులు రాజేష్, జిన్నారం తాజా మాజీ సర్పంచ్ లు, ఎంపిటీసీ లు సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు శివ రాజ్, ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, కృష్ణ, జనార్దన్, కదిర్, వెంకటయ్య, బి ఆర్ స్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్, వెంకటేష్, రాజేష్ రెడ్డి, మహేష్, శ్రీనివాస్ యాదవ్, రాము, దేవందర్, నారాయణ అను బంధం సంగళ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, రామకృష్ణ,ఆంజనేయులు, కదిర్, నాయకులు మంద రమేష్, శ్రీకాంత్ గౌడ్, అంజి గౌడ్, పరమేష్ రెడ్డి, శాంతవర్మ రెడ్డి, సింహ రెడ్డి, మహేష్ యాదవ్, నాగరాజు, రవి,గోవర్ధన్ రెడ్డి, నర్సారెడ్డి, మహేందర్ రెడ్డి, మహేష్,బాలరాజ్, ఇదిగాని మల్లేష్, నిఖిల్ గౌడ్, వికాస్, శ్రీధర్ రెడ్డి,మల్లేశం, రాజు, శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, పోచయ్య యాదవ్, రైని శ్రీను, గణేష్, బాలేష్, నవీన్, కృష్ణ, సుభాష్, కృష్ణ, రమేష్, వెంకటేష్, శ్రీహరి మరియు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు



## ఐఎంఏ కాన్ఫరెన్స్ కు ఎమ్మెల్సీ రమణ కు ఆహ్వానం

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 11 గాండీవం.**

జగిత్యాల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం ఎమ్మెల్సీ ఎల్. రమణను జగిత్యాలలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈనెల 27న జగిత్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో మొదటి జిమ్ కాన్ 2025, వార్షిక మెడికల్ కాన్ఫరెన్స్ విరుపాక్షి గార్డెన్స్ లో జరిగే కార్యక్రమానికి రావాలని ఎమ్మెల్సీకి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్. గూడూరి హేమంత్ , ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరీ డాక్టర్. కోటగిరి సుధీర్ ,ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్. నవీన్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మా జ్యోతిరావు పూలే గారి జయంతి వేడుకల్లో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి

### పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు

**గాండివం దినపత్రిక నారాయణఖేడ్ ఏప్రిల్ 11**

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని సంజీవరెడ్డి గారి స్వగృహంలో శుక్రవారం రోజున సామాజిక అసమానతలను రూపుమాపిన సంఘం సంస్కర్త అణగారిన వర్గాల ఆశాజ్యోతి బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత మహాత్మా జ్యోతిరావు పూలే గారి జయంతి వేడుకల్లో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి మరియు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు ముందుగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా సమస్త సమాజం కోసం పోరాడిన బహుజన తత్వవేత్త సామాజిక దర్శనీకుడు దేశానికి పూలే అందించిన సేవలు ఈ సందర్భంగా స్మరించుకున్నారు వర్ణ వివక్షను తావు లేకుండా విద్య సమానత్వం,ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతికి,బాటలు పడతాయని, మహాత్మాగాంధీ ఆలోచన విధానాన్ని స్ఫూర్తిగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుంది అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు దేవ రెడ్డి మాజీ సర్పంచ్,రమేష్ చౌహాన్,పండరి రెడ్డి, రామకృష్ణ,మాణిక్యం, దత్తు గౌడ్ మాజీ ఎంపీటీసీలు,దీపక్ రెడ్డి యువ నాయకులు, శంకర్ ముదిరాజ్,నెహ్రూ నాయక్,కిషన్ నాయక్,సుబారు, గౌస్ చిస్తి, మారుతి, శంకర్ నాయక్, శుభన్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్, తదితర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు



# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి : ఎమ్మెల్యే

**పటాన్చెరు గాండీవం తెలుగు దినపత్రిక ఏప్రిల్ 11**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్ చెరులోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సమీపంలో పూలే చిత్రపటానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.. అనంతరం జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాల ఏర్పాటు కోసం భూమి పూజ నిర్వహించారు. సొంత నిధులతో విగ్రహాలను ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. భవిష్యత్తు తరాలకు వీరి త్యాగాలను అందించాలన్న సమున్నత లక్ష్యంతో విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.హాజరైన మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ సపనా దేవ్, దళిత సంఘాల ప్రతినిధులు, సీనియర్ నాయకులు, పట్టణ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే:

## మహిళా విద్యకు ఆధ్యుడు పూలే.

## దామోదర్ రాజనర్సింహ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి.

**సంగారెడ్డి గాండీవం పత్రిక ఏప్రిల్ 11**

సంగారెడ్డిలో ఘనంగా మహాత్మా జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలు.అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడు మహాత్మా జ్యోతిబాపూలే అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శుక్రవారం మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి నీ పురస్కరించుకొని సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి టీజీఐఐసీ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ లతో కలిసి పూలమాలలు వేసి ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. మహాత్మ జ్యోతిబాపూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం ఇచ్చిన మహా నాయకుడు అన్నారు. ఆయన ఆడపిల్లల చదువు కోసం తన జీవితాన్ని అంకితం చేశాడన్నారు. సత్యశోధక సమాజం ద్వారా నిరుపేదలకు వివాహాలు జరిపించాడన్నారు. ఎన్నో పాఠశాలలు వసతి గృహాల ద్వారా అనేకమంది విద్యార్థులు జీవితాల్లో వెలుగును నింపిన మహనీయుడు అన్నారు మహిళా విద్యకు ఆంధ్రుడు పూలే అన్నారు ఆయన చూపిన మార్గమే ఈనాటి అభివృద్ధికి మూలాధారంగా నిలుస్తుంది అన్నారు. సత్యమేవ జయతే నినాదంతో సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్, మాధురి, వివిధ శాఖల జిల్లా అధికారులు ,కుల సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహానేత జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు

## బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్.

**పటాన్చెరు 2025 ఏప్రిల్ 11 (గాండీవందిన పత్రిక)**

పటాన్‌చెరు పట్టణం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సమీపంలో ఘనంగా నిర్వహించిన మహానేత జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలో జ్యోతిరావు పూలే మరియు సావిత్రిబాయి పూలే విగ్రహాల ఏర్పాటు కోసం శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తో కలిసి మాదిరి ప్రిథ్వీరాజ్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు సత్యనారాయణ , కార్పొరేటర్ మెట్టు కుమార్ , మాజీ కార్పొరేటర్ సపన దేవ్ , ప్రకాష్ రావు , బైకాడి విజయ్ , రుద్రారం శంకర్ , కోమరగూడెం వెంకటేష్ , శంకర్ , బైండ్ల కుమార్ , భిక్షపతి , నర్సింహ , అశోక్ , అన్వర్ పట్టణ ప్రముఖులు, సీనియర్ నాయకులు, అంబేద్కర్ యువజన సేవా సమితి సభ్యులు క్రాప్స్ సంగం కార్యవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రైవేట్ స్కూళ్ల ఫీజులకు నియంత్రణ ఏది...?

# రాష్ట్రము లో కార్పొరేట్ స్కూల్ మొత్తం మన నాయకులు వే

## గత మూడేళ్లలో ఎన్నో రెట్లు పెరిగిన ఫీజులు..




### ప్రభుత్వాలు ఉచితలను ఏరా చూపి ...

### రాజ్యాంగ ఆదేశ సూత్రాలకు త్రిలోధకాలు...

### అందరికీ విద్య... నుండి ప్రభుత్వాలు తమ భాధ్యతలకు మంగళం..

**హైదరాబాద్ 2025 ఏప్రిల్ 11 (గాండీవం దినపత్రిక)**

ప్రస్తుత రోజుల్లో చదువును 'కొన్న' వారే ఉన్నత స్థాయిలకు చేరుతున్నారు. మిగతా వారి పరిస్థితి అధోగతే. ఎక్కడ చూసినా స్కూల్ ఫీజులు గణనీయంగా పెరుగుతున్నాయి. దేశంలోని పెద్ద, చిన్న నగరాలనే తేడా లేకుండా సర్వత్రా విద్య ఖరీదైనదిగా మారింది. స్కూల్ ఫీజులు ఆకాశాన్ని అంటుతున్నాయి. లక్షల డబ్బు చెల్లించి పిల్లలను చదివించలేక తల్లిదండ్రులు చతికిల పడుతున్నారు..ప్రస్తుతం దేశ వ్యాప్తంగా స్కూల్ ఫీజులు గణనీయంగా పెరిగాయి. 5 శాతం దాటని ధనవంతుల సంగతి పక్కన పెడితే.. మిగతా 95 శాతం మధ్యతరగతి, దిగువ మధ్య తరగతి కుటుంబాలు ఈ ఆర్థిక భారం మోయలేక పిల్లలకు మంచి చదువులు చెప్పించలేక మనోవేధనకు గురవుతున్నారు.విశాఖపట్నం హైదరాబాద్ ,బెంగళూరు నుంచి ఢిల్లీ వరకు సర్వాత్రా ఇదే పరిస్థితి. ముఖ్యంగా గత మూడేళ్లలో స్కూల్ ఫీజులు అనేక రెట్లు పెరిగాయని స్కూల్ పిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా పాఠశాల ఫీజులు మూడు ఏళ్లలోనే 50 నుంచి 80 శాతం పెరిగాయని తాజా జాతీయ సర్వే నిర్ధారించింది. స్కూల్ ఫీజులపై ఎటువంటి నియంత్రణ లేకపోవడంతో ప్రైవేట్ స్కూల్ యాజమన్యాలు ఇష్టారీతిగా యేటా ఫీజులు పెంచుకుంటూ వెళ్తున్నారు. దీంతో పిల్లలను చదివించడానికి తల్లింద్రులకు తడిసి మోపెడవుతుంది.దేశ వ్యాప్తంగా ఉన్న 309 జిల్లాల్లోని 31 వేల మంది స్కూల్ విద్యార్ధుల తల్లిదండ్రులపై ఈ సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో పాల్గొన్న దాదాపు 93 శాతం మంది తల్లిదండ్రులు పాఠశాలల అధిక ఫీజుల నియంత్రణపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫీజుల పెంపుదల జాతీయ దృగ్విషయమని దీనిపై కేంద్రం నిఘ తప్పనిసరిగా ఉండాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. దేశంలో తమిళనాడు, మహారాష్ట్ర.. ఈ రెండు రాష్ట్రాల్లో మాత్రమే పాఠశాల ఫీజులపై ఆయా ప్రభుత్వాల పట్టు ఉందని, అక్కడ ఫీజులు పక్కాగా నియంత్రిస్తున్నాయని పేర్కొంది. మరికొద్ది రోజుల్లో కొత్త విద్యా సంవత్సరం (2025-26) ప్రారంభంకానున్న నేపథ్యంలో అధిక మంది తల్లిదండ్రులు స్కూల్ ఫీజులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చాలీ చాలని జీతంతో సంసారాన్ని లాగే మధ్యతరగతి పౌరుడికి ప్రైవేట్ పాఠశాలల్లో పరిమితికి మించి పెరుగుతున్న ఫీజుల భారాన్ని మోయడం పెను సవాలేనని సర్వే పేర్కొంది.మార్చి, ఏప్రిల్ నెలల్లో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పాఠశాల ఫీజుల పెరుగుదలకు సంబంధించి 100 కి పైగా ఫిర్యాదులు అందడంతో ఈ సర్వే నిర్వహించినట్లు లోకల్ సర్కిల్స్ వ్యవస్థాపకుడు సచిన్ తపారియా తెలిపారు. సర్వేలో 8 శాతం మంది తల్లిదండ్రులు తమ పిల్లల స్కూల్ ఫీజులు 80 శాతానికిపైగా పెరిగాయని చెప్పగా, 36శాతం మంది 50 %-% 80 శాతం మధ్య పెరిగినట్లు పేర్కొన్నారని సర్వే నివేదిక తేలింది. మరో 8 శాతం మంది తమ వార్డు పాఠశాలలో స్కూల్ ఫీజులు 30 నుంచి 50 శాతం వరకు పెరిగాయని పేర్కొన్నారు. ఈ సర్వేలో పాల్గొన్న తల్లిదండ్రులలో 44 శాతం మంది తమ పిల్లలు చదువుతున్న పాఠశాల్లో గత 3 మూడేళ్ల 50-80 శాతం ఫీజులు పెంచినట్లు చెబుతున్నారు. కేవలం 7 శాతం మంది తల్లిదండ్రులు మాత్రమే తమ రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాలల అధిక ఫీజుల పెంపును సమర్థవంతంగా నియంత్రిస్తున్నాయని చెప్పడం విశేషం. ఇక 46 శాతం మంది తమ రాష్ట్ర ప్రభుత్వాలను తప్పుబట్టారు. స్కూల్ ఫీజులను నియంత్రించడంలో తమ ప్రభుత్వాలు పూర్తిగి విఫలమైనట్లు ఆగ్రహించారు. 47 శాతం మంది తమ రాష్ట్ర ప్రభుత్వాలు ఫీజుల నియంత్రణకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని పేర్కొన్నారు. సర్వేలో పాల్గొన్న మొత్తం 93 శాతం మంది తల్లిదండ్రులు తమ రాష్ట్ర ప్రభుత్వల వైఫల్యాన్ని దుయ్యబట్టారు.ఇక్కడ మనం మనలో మార్పుకు అలోచన చేయవలసిన ... సమయం 1) అందరి కి ఉన్నతమైన నాణ్యమైన సమానమైన విద్య అందించే భాధ్యత నుండి ప్రభుత్వం తప్పుకుంది ...ఇది వాస్తవం..2) రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ లోని ఆర్టికల్ 21 %ూా% కు తిలోదకాలిచ్చింది..4) ప్రభుత్వాలు నియంత్రణ శక్తి కోల్పోవడానికి కారణం.. ప్రభుత్వ ప్రధాన స్థానలలో..రాజకీయాలలోకి యాజమాన్యాలు ప్రవేశించడం.. లేదా లాభసాటి వ్యాపారమైన విద్య వ్యవస్థ లోకి రాజకీయ నాయకులు ప్రవేశం....ప్రధాన కారణం 5) అధికారం కోసం ....ఉచిత లను ఏరా గా చూపి.. ప్రభుత్వం విద్యా భాధ్యత కు మంగళం పాడింది..తల్లిదండ్రులం ఐక్యత ను చాటుదాం.. పిల్లల కు ఉన్నత విద్య అందిద్దాం.

# పాస్పోర్ట్ పోయినది..

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 11 గాండీవం**

జగిత్యాల మండల పరిధిలోని చల్ గల్ గ్రామానికి చెందిన గాజర్ల కిషోర్ ఇటీవల జగిత్యాల నుండి సొంత గ్రామమైన చలిగల్ వెళ్తుండగా మార్గమధ్యంలో పాస్పోర్ట్ పోయిందిని దొరికినవారు 63058 91910 ఈ నెంబర్కు కాల్ చేసి ఇవ్వగలరని కిషోర్ వేడుకున్నాడు.

# ధ్వజ స్తంభంకోసం విరాళం అందజేసిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త.

**శివంపెట ( గండివం దినపత్రిక) ఏప్రిల్ 11.**

శివంపేట మండల్ లచ్చి రెడ్డి గూడెం గ్రామంలో హనుమాన్ ఆలయం ముందు ధ్వజ స్తంభం ప్రతిష్టపన మహోత్సవానికి ఆహ్వానం మేరకు ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ధ్వజ స్తంభం కోసం 21000 వేల రూపాయలు విరాళం అందజేశారు.ఈ గ్రామంలో ఎటువంటి కార్యక్రమానికి అయిన నా వంతు సహాయం సహకారాలు ఎల్లప్పుడు ఉంటుందని తెలియజేశారు.



# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులో నిర్వహించిన 2025 రైతు మహోత్సవ మేళలో హాజరై ప్రసంగించిన కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్

**గాండీవం పత్రిక ఏప్రిల్ 11**

మానుకోట రైతుల గురించి ప్రస్తావించి, రైతుల కష్టాలపై మాట్లాడారు.ముఖ్య అతిథులుగా హాజరైన లెజిస్లేటివ్ కౌన్సిల్ చైర్మన్ గుత్తా సురేందర్ రెడ్డి అతిథులుగా హాజరైన కోదండ రెడ్డి వ్యవసాయ శాఖ కమిషన్ చైర్మన్ డాక్టర్ చిట్టెంపర్నిక రెడ్డి ఎమ్మెల్యే నారాయణపేట, మోహిని మోహన్ మిశ్రా (భారతీయ కిసాన్ సంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి) హాజరయ్యారు మహబూబాబాద్ జిల్లా రైతుల బాధలపై వ్యవసాయ శాఖ కమిషన్ కోదండ రెడ్డి కి పుష్పగుచ్చం అందించి రైతుల కష్టాల గురించి కిసాన్ పరివార్ లిసీఈవో డాక్టర్ వివేక్ ..సానుకూలంగా స్పందించిన వ్యవసాయ శాఖ కమిషన చైర్మన్ కోదండ రెడ్డి రైతుల సమస్యలు సత్వరమేపరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.రైతు రాజ్య స్థాపనే కిసాన్ పరివార్ లక్ష్యమని డాక్టర్ వివేక్ గారు తెలిపారు.....





# మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే.. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి..!!

## -బడుగు, బలహీన వర్గాల హక్కులకై పోరాడిన సంఘసంస్కర్త ..''పూలే''

**వెల్దుర్తి ( గాండీవం దినపత్రిక) ఏప్రిల్ 11**

వెల్దుర్తి తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కృష్ణ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి రావు పూలె 197వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతి రావు పూలె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం తహసిల్దార్ కృష్ణ మాట్లాడుతూ మహిళలకు, బడుగు బలహీనర్గాలకు,అగ్ర వర్ణ పేదలకు చదువును అందించిన గొప్ప మహనీయుడని, విద్య లేకపోతే జ్ఞానం నశిస్తుందని,జ్ఞానం లేకపోతే అభివృద్ధి లోపిస్తుందని, అభివృద్ధి లేకపోతే సంపాదన నశిస్తుందని గాఢంగా విశ్వసించిన గొప్ప మేధావి జ్యోతిరావు పూలే అని కొనియాడారు.ప్రతి ఒక్కరు జ్యోతిరావు పూలే ను ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి

**(సంగారెడ్డి జిల్లా గాండీవం పత్రిక ఏప్రిల్ 11 )**

మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా %ూుఖీ% మరియు ఇతర ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో పదవ తరగతి మూల్యాంకన కేంద్రం అశోక్ నగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన %ణజుూ% శ్రీ వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సమాజంలో అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడిన సమసమాజ స్వాప్నికుడని అన్నారు. స్త్రీలు విద్యనభ్యసించనప్పుడే సమాజం ప్రగతిని సాధిస్తుందని నమ్మి స్త్రీల విద్య కొరకు కృషి చేసిన మహనీయుడని అన్నారు. మొదటి సారి బాలికల కొరకు పాఠశాలను ప్రారంభించారు. తన సతీమణి సావిత్రి భాయి కి విద్య నేర్పించి తనను మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సమాజానికి అందించారని అన్నారు. ఆయన రచించిన గులాంగిరి పుస్తకం ఆయన ఆలోచనలు ఆశయాలకు అద్దం పడుతుందని అన్నారు.%ూుఖీ% జిల్లా అధ్యక్షులు సోమశేఖర్ మాట్లాడుతూ జ్యోతి బా పూలే సమాజంలోని అన్ని వర్గాల వారికి విద్య అందించడానికి చేసిన ప్రయత్నం మరియు అంటరాని తనాన్ని రూపుమాపడం కొరకు చేసిన కృషి, కుల వివక్షకు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమాలు ఆయనను మహాత్మా అని పిలిచేలా చేశాయని అన్నారు. సత్యశోధక్ సమాజ్ అనే సంస్థ ద్వారా తను కలలు గన్న సమాజ స్థాపనకు కృషి చేశారని అన్నారు. అంబేద్కర్ లాంటి వారు సైతం పూలే ను తమ గురువు గా అభివర్ణించారంటే ఆయన ప్రభావం సమాజం పై ఎంతగా ఉందనేది అర్థం చేసుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో %ణజజుదీ% సెక్రటరీ లింబాజి, %ూాజ+జు% పండరి నాయక్, %ూామీూ% వెంకటేశం, %ూుఖీ% జిల్లా అధ్యక్షులు సోమ శేఖర్, %ాుఖ% జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాథోడ్, %ు+ఎవీూ% జిల్లా ప్రధాన కార్యదర్శి సంజీవ రావ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అశోక్, జగన్నాథ్, చంద్ర శేఖర్,గోపాల్, సంతోష్,, రామకృష్ణ, సిద్దేశ్వర్, సంగ్ శెట్టి, యాదవ్ రెడ్డి, శ్రీనివాస్, మొగులయ్య, కృష్ణ గౌడ్, వెంకట స్వామి, వేణు, నరేంద్ర బాబు, శైలజ, కృష్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.



# సమ్మెకు ఆర్టీసీ సై !

- లేబర్ కమిషన్ చర్చలకు యాజమాన్యం డుమ్మా
- సమ్మెను ఖరారు చేస్తూ కార్మిక జేఏసీ నిర్ణయం
- ఉద్రిక్తంగా మారిన 'చలో లేబర్ ఆఫీస్' కార్యక్రమం
- మే నెల 6 నుంచి సమ్మెకు దిగుతున్నట్టు తెలిపిన కార్మికులు

**హైదరాబాద్ 2025 ఏప్రిల్ 11 (గాండీవం దినపత్రిక)**



తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగింది. వచ్చేనెల 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మె చేయనున్నట్టు ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ వెల్లడించింది. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జనవరి 27న ఇచ్చిన సమ్మె నోటీసుపై సంస్థ యాజమాన్యం, ప్రభుత్వం, లేబర్ కమిషనర్ నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో సోమవారం 'చలో లేబర్ కమిషనర్ ఆఫీస్' చేపట్టామని జేఏసీ నేతలు తెలిపారు. అయినప్పటికీ ఆర్టీసీ యాజమాన్యంలో ఎలాంటి స్పందన లేకపోవడంతో మే నెల 6 నుంచి సమ్మెకు దిగుతున్నట్టు చెప్పారు. వచ్చేనెల 7వ తేదీన తెల్లవారు జాము నుంచే ఎక్కడి బస్సులు అక్కడే డిపోలకే పరిమితమవుతాయని జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, కో-చైర్మన్ కే హన్మంత్ ముదిరాజ్, వైస్ చైర్మన్ ఎం థామస్‌రెడ్డి, కన్వీనర్ ఎండీ మౌలానా, కో-కన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేశ్, బీ యాదగిరి తెలిపారు. తమ సమస్యల పరిష్కారానికి ఆర్టీసీ యాజమాన్యం ముందుకు రాకపోవడంపై కార్మికులు లేబర్ కమిషనర్ ఆఫీసు ఎదుట నిరసన తెలిపారు. 'ఆర్టీసీ యాజమాన్యం డౌన్‌డౌన్' అంటూ నినాదాలు చేస్తూ.. చప్పట్లు కొడుతూ హోరెత్తించారు. ఇక ఆర్టీసీ యాజమాన్యం చర్చలకు రాకపోవడం వల్లనే 6వ తేదీ అర్ధరాత్రి నుంచే సమ్మె చేపడుతున్నట్టు తెలుపుతూ జాయింట్ లేబర్ కమిషనర్ సునీతా గోపాల్‌దాస్‌కు లేఖను సమర్పించారు.


**విలీనం ఉత్తముచ్చటేన ??**

లేబర్ కమిషనర్ ఆఫీసులో జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి జేఏసీ నాయకులు మాట్లాడారు. డిమాండ్లు సాధించేందుకు చేస్తున్న ఈ పోరాటంలో అన్ని కార్మిక సంఘాలు కలిసిరావాలని పిలుపునిచ్చారు. సమ్మె నోటీసులో 21 అంశాలు ప్రస్తావించామని, ఆ సమస్యల పరిషారం కోసం ప్రభుత్వ, యాజమాన్యాలను ఎన్నో విధాలుగా ఒత్తిడి చేసినా వారినుండి స్పందన రాలేదని అన్నారు. ఆర్టీసీ కార్మికుల ను ప్రభుత్వంలో విలీనం చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినా.. నేటివరకు ఆ సమస్య ఓ కొలికి రాలేదని విమర్శించారు. ట్రేడ్ యూనియన్లను పునరుద్ధరిస్తామని ఎన్నికల సమయంలో హామీనిచ్చినా ఇంతవరకు నెరవేర్చలేదని అన్నారు. ట్రేడ్ యూనియన్ల ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల వేధింపులకు గురవుతున్నారని పేర్కొన్నారు. 2017లో వేతన సవరణ జరిగినా ఇంతవరకు బకాయిలు రాకపోవటం విచారకరమని జేఏసీ నేతలు ఆవేదన వ్యక్తంచేశారు. వాటి ఫిక్సేషన్లు జరిపి వెంటనే ఎరియర్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నేటికీ పాత అలవెన్స్‌లనే అమలు చేస్తూ కార్మికుల శ్రమశక్తిని యాజమాన్యం దోచుకుంటున్నదని విమర్శించారు. 2021 వేతన సవరణ కాలపరిమితి ముగిసినందున వెంటనే వేతన సవరణ జరిపి కార్మికులను ఆర్థికంగా ఆదుకోవాలన్నారు.

# మా బిడ్డను ఆంజనేయస్వామి కాపాడాడు: చిరంజీవి

**హైదరాబాద్ 20 25 ఏప్రిల్ 11(గాండీవం దిన పత్రిక)**

మా బిడ్డ మార్క్ శంకర్ ఇంటికొచ్చేసాడు. అయితే ఇంకా కోలుకోవాలి. మా కులదైవమైన ఆంజనేయ స్వామి దయతో, కృపతో త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో, మళ్ళీ మామూలుగా ఎప్పటిలానే వుంటాడు.రేపు హనుమత్ జయంతి, ఆ స్వామి ఓ పెద్ద ప్రమాదం నుంచి, ఓ విషాదం నుంచి ఆ పసి బిడ్డని కాపాడి మాకు అండగా నిలిచాడు.ఈ సందర్భంగా ఆయా ఊళ్ళల్లో, ఆయా ప్రాంతాల్లో మార్క్ శంకర్ కోలుకోవాలని ప్రతి ఒక్కరూ మా కుటుంబానికి అండగా నిలబడి ఆ బిడ్డ కోసం ప్రార్ధనలు చేస్తున్నారు, ఆశీస్సులు అందచేస్తున్నారు. నా తరపున, తమ్ముడు కళ్యాణ్ బాబు తరపున, మా కుటుంబం యావన్మంది తరపున మీ అందరికీ ధన్యవాదాలు తెలియచేస్తున్నాం.



# అగ్నివీర్ ఉద్యోగాలకు దరఖాస్తు గడువు పెంపు

**హైదరాబాద్ 20 25 ఏప్రిల్ 11 (గాండీవం దినపత్రిక)**

ఇండియన్ ఆర్మీలో అగ్నివీర్ నియామకాల దరఖాస్తు తేదీని ఈనెల 25 వరకు పొడిగించినట్లు గుంటూరు ఆర్మీ రిక్రూటింగ్ కార్యాలయ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఆన్లైన్ కామన్ ఎంట్రన్స్ (సీఈఈ) జూన్లో తెలుగు సహా 13 వేర్వేరు భాషల్లో నిర్వహించే అవకాశముందని పేర్కొన్నారు. నియామక ప్రక్రియ పారదర్శకంగా ఉంటుందని.. దళారీలు, మోసగాళ్ల బారినపడకుండా అభ్యర్థులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.




# అసెంబ్లీలో ఫూలే విగ్రహం ఏర్పాటు

## సిపిఎం మద్దతు కోరిన ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్,ఏప్రిల్11 గాండీవం:**

బహుజనుల సాధికారతకు ప్రతీకగా ఫూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ప్రతిష్ఠించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ఫూలే విగ్రహ ఏర్పాటు సాధనకై అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల మద్దతు కూడగట్టామన్నారు. రిజర్వేషన్లకు 50 శాతం పరిమితి అడ్డంకి తొలగిపోయిందని చెప్పారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలుతో తొమ్మిది రాష్ట్రాల్లో 50 శాతానికి పైగా రిజర్వేషన్లు అమలవుతున్నాయని, అందువల్ల బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఆమోదించాలన్నారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయాలన్నారు. మహాత్మ జ్యోతిరావు ఫూలే జయంతి సందర్భంగా హైదరాబాద్ మింట్ కాంపౌండ్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం అసెంబ్లీ ఆవరణలో ఫూలే విగ్రహ ఏర్పాటు-కు సీపీఎం కార్యదర్శి జాన్ వెస్లీ మద్దతు కోరారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తక్షణమే ప్రధానమంత్రి అపాయింట్‌మెంట్ తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లాలన్నారు. కుల గణన వివరాలను గ్రామ పంచాయతీల వారీగా బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఫూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు-చేయాలన్న ఎమ్మెల్సీ కవిత ప్రతిపాదన అభినందనీయమని సీపీఎం కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. కవిత పోరాటానికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని చెప్పారు. కుల అసమానతలను నిర్మూలించకుండా దేశం అభివృద్ధిలో ముందుకు వెళ్లదని తమ నమ్మకమని తెలిపారు. కుల అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ఫూలే విగ్రహం అసెంబ్లీలో ఏర్పాటు-చేయాల్సిందేనని అన్నారు. ఎమ్మెల్సీ కవిత డిమాండ్ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కులగణన వివరాలను బహిర్గతం చేయాలన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# మంత్రాలతో పేదల బతుకుల్ని నాశనం చేస్తున్న రేవంత్ సర్కార్

**గాండీవం పత్రిక ఏప్రిల్ 11**


కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ 15-16 నెలలు నెలల్లో డిసెప్షన్, డిస్ట్రక్షన్, డిస్ట్రాక్షన్ అనే 3%఑% మంత్రాతో రేవంత్ ప్రభుత్వం పేదలు, మధ్యతరగతి బతుకుల్ని నాశనం చేస్తోందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశానికే అన్నం పెట్టే స్థాయికి చేరుకున్న తెలంగాణ రైతన్న కడుపు మీద కొట్టారని మండిపడ్డారు. ప్రజల దృష్టి మరాల్చి భయంకరమైన ఆర్థిక దోపిడీకి రేవంత్ ప్రభుత్వం పాల్పడిందని ఆరోపించారు. %ఎజఖ% విధ్వంసంపై దేశం మొత్తం నివ్వెరపోయి చూసిందన్నారు.



# విద్యాహక్కు చట్టంపై పిల్.. విచారణ 21వ తేదీకి వాయిదా

**11, 2025, గాండీవం పత్రిక ఏప్రిల్ 11**

తెలంగాణలోని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం అమలు చేయాలని సామాజిక కార్యకర్త తాండవ యోగేష్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. విద్యాహక్కు చట్టం అమల్లోకి వచ్చి 16ఏళ్లు కావస్తున్న రాష్ట్రంలోని విద్యార్థులకు అందుబాటులోకి రాలేదని పిటిషనర్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం వాదనలు విన్న హైకోర్టు.. తదుపరి విచారణను 21వ తేదీకి వాయిదా వేసింది.



# జై సూర్య ధన్వంతరియే నమః

**గాండీవం ప్రతినిధి ఫిబ్రవరి 11**




ఈ సంవత్సరము రెండవ శుక్రవారం రోజున శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం నందు వెలసి యున్న మాతా ధన లక్ష్మిదేవి సేవలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి వారి అధ్వర్యంలో కుంకుమార్చన మరియు లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. మాతలు అధిక సంఖ్య లో పాల్గొని అమ్మ వారికి ఒడి బియ్యం సమ ర్పం చారు కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ధార ఒకర్ని సెలెక్ట్ చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి అధ్వర్యంలో ఆశీర్వచనములతో సత్కరించడము జరిగి నంది. ప్రతి శుక్రవారం అమ్మవారి ప్రసాధంగా మాతలకు సమర్పించ బడును.ఈ విధంగా ప్రతి శుక్రవారం రోజు సూర్య ధన్వంతరి దేవాలయములో కుంకుమ పూజలు జరుగు చుండును.దీనికి ఎలాంటి రుసుము లేదు. కావలసిన పూజ సామాగ్రి దేవస్థానం వారు సమకూర్చ గలరు. మరియు రవాణా సౌకర్యం కలదు.అధిక సంఖ్యలో భక్తులు మహిళా మణులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయ గలరు.ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్ %ఛ% చైర్మన్. డాక్టర్.లివడ్లగట్ట రాజన్న ఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్,ఆలయ అర్చకుల చిలుకముక్కు నాగరాజు మరియు మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, వడ్ల గట్ట స్వాతి, భారతాల గీత, సాయి రాణి, మహేశ్వరి, సంధ్య, అన్నపూర్ణ, విజయ, పాల్గొన్నారులి.




# ఫూలే జయంతి సందర్భంగా నివాళులు

## అంబర్‌పేట విగ్రహం వద్ద సిఎం తదితరుల పుష్పాంజలి

**హైదరాబాద్,ఏప్రిల్11 గాండీవం:**

మహాత్మా జ్యోతిబా ఫూలే జయంతిని పురస్కరించుకుని ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. సిఎం రేవంత్ సహా మంత్రులు తదితరులు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అంబర్ పేటలో ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. ఫూలే విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, నియోజకవర్గ ఇంచార్జ్ రోహిన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



# త్వరలో అంగన్‌వాడీ ఉద్యోగాలకు నోటిఫికేషన్: సీతక్క

**11, 2025, గాండీవం పత్రికా ఏప్రిల్ 11**

తెలంగాణలో త్వరలోనే అంగన్‌వాడీ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని మంత్రి సీతక్క తెలిపారు. వరంగల్ లో ఏర్పాటు చేసిన మెగా జాబ్‌మేళాను మంత్రులు సీతక్క, కొండా సురేఖ ప్రారంభించారు. ఇలాంటి జాబ్‌మేళాను నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని, సొంత ఊరు దాటితేనే భవిష్యత్తు బంగారం అవుతుందని సీతక్క తెలిపారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం రావాలంటే కష్టమని, అందుకే ఇలాంటి జాబ్‌మేళాను నిర్వహించామని కొండా సురేఖ అన్నారు.



## మహాత్మా జ్యోతి బా పూలే ,బాలికల రెసిడెన్షియల్ పాఠశాల , కొత్లాపూర్ , నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ ఆధ్వర్యంలో న్యాయ అవగాహనా సదస్సు

(సంగారెడ్డి జిల్లా గాండీవం పత్రిక ఏప్రిల్ 11,)

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియుజిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర గారి ఆదేశాల ప్రకారం ఈ రోజు మహాత్మా జ్యోతి బా పూలే ,బాలికల రెసిడెన్షియల్ పాఠశాల , కొత్లాపూర్ , నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ ఆధ్వర్యంలో న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది.న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. న్యాయ వ్యవస్థలో ఎలా ఉండాలో చక్కగా చెప్పారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తెలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డినిసంప్రదించగలరు.మరియూ జడ్జి విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత ఎలా ఉందో తెలుసుకున్నారు.మరియుఅక్కడ హాస్టల్ వార్డెన్ ని పిల్లలకు అందించే తిండి , వసతి వివరాలు అదిగి తెలుసుకున్నారు.ఈ సదస్సు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## కలెక్టరేట్ ..కబ్జా కోరల్లో నిర్మల్.. ఇందిరమ్మ ఇండ్ల పేరిట మంజూరైన ఇంటి స్థలాలను, నిర్మించిన ఇండ్లను అమ్ముకున్న

### కబ్జాకోరు నల్లూరి పోశెట్టి కౌన్సిలర్..

11 ఏప్రిల్ 2025 నిర్మల్ గాండీవం తెలుగు దినపత్రిక

2009 సంవత్సరంలో ఆనాటి కాంగ్రెస్ పాలనలో ఇంటి స్థలము ఇందిరమ్మ ఇల్లు కురాన్ పేట్ వార్డుకు చెందిన నిగులపు రాజు వైఫ్ ఆఫ్ శేఖర్( ఆశా వర్కర్) కు ఇల్లు మంజూరు అయింది. ఇందిరమ్మ బిల్లు సైతం వచ్చింది. దేవుడు వరమిచ్చిన పూజారి కనికరించినట్టు ఈ వ్యవహారం ఉంది .ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసిన ఇల్లు ఇప్పించింది నేనే తిరిగి అమ్ముకుంటానని చెప్పి నల్లూరి పోశెట్టి అనే వ్యక్తి మూడు సార్లు కౌన్సిలర్ గా గెలిచిన వ్యక్తి ఈ ఇల్లును ప్రతాప్ సింగ్ అనే వ్యక్తికి అమ్ముకోవడం జరిగింది. నా ఇల్లు నాకు ఇప్పించాలాని కబ్జాదారుల నుంచి నన్ను కాపాడాలా అని కోరుతూ అప్పటినుండి ఇప్పటివరకు ప్రభుత్వ అధికారుల చుట్టూ ఈ బాధితురాలు తిరుగుతూనే ఉంది. కానీ ప్రభుత్వ అధికారులు సమస్యను పరిష్కరించకుండా ఈమె ఇల్లును ఈమెకిప్పియ్యకుండా కబ్జాదారునిపై చర్య తీసుకోకుండా కాలయాపన చేస్తూ కబ్జాదారులకు వత్తాసు పలకడాన్నీ తీవ్రంగా వ్యతిరేకిస్తూ వెంటనే కబ్జాదారుడైనటువంటి ప్రతాప్ సింగ్ ను ఆ ఇంటి నుండి వెళ్లగొట్టాలని కేసులు నమోదు చేయాలని ,ఆ స్థలాన్ని విక్రయించినటువంటి కౌన్సిలర్ నల్లూరి పోశెట్టిని కూడా అరెస్టు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో ఈరోజు జెసి కిషోర్ కుమార్ గారిని కలిసి దరఖాస్తు ఇవ్వడం జరిగింది .మాజీ కౌన్సిలర్ నల్లూరి పోశెట్టి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి వెళ్లి ప్రజలకు కేటాయించిన ఇంటి స్థలాలను పట్టా కలిగినటువంటి వాటిని విక్రయించి బతకాలనుకోవడం అవివేకం. వెంటనే ఈ చర్యలు మానుకొని ఆ ప్రజలకు జవాబుదారీగా ఉండాలని హెచ్చరిస్తున్నాం .ఈ కార్యక్రమంలో బాధితురాలు నిగులపు రాజు, నిగులపు శేఖరు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్ ,సిఐటియు జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్ ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు డాకూర్ తిరుపతి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది అభినందనలతో దాకూర్ తిరుపతి జిల్లా అధ్యక్షులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం



## కంగ్టి లోని నిర్మల రత్న హాస్పిటల్ లో ఆదివారం... ప్రముఖ న్యావాది అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంటినెంటల్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కార్డియాక్ హెల్త్ క్యాంప్

గాండివం దినపత్రిక నారాయణఖేడ్ ఏప్రిల్ 11

కాంటినెంటల్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన కంగ్టిలోని నిర్మల రత్న హాస్పిటల్ ప్రాంగణంలో ఉచిత కార్డియాక్ హెల్త్ శిబిరం నిర్వహించనున్నారు. గ్రామస్థుల సహకారంతో, ప్రముఖ న్యాయవాది బి. అనిల్ రెడ్డి గారి పర్యవేక్షణలో ఈ శిబిరం జరుగనుంది. ప్రముఖ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా. సి. వీ. ఎన్. మూర్తి గారు తన వైద్య బృందంతో కలిసి శిబిరంలో పాల్గొని సేవలు అందించ నున్నారు.ఈ శిబిరంలో (2డి కో) టెస్ట్ వంటి కీలక పరీక్షలు కూడా పూర్తిగా ఉచితంగా నిర్వహించనున్నారు. ఛాతీలో మంట, కుడి భుజం నుండి వీపు వరకు లాగుట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, నీరసం వంటి లక్షణాలు ఉన్నవారు తప్పనిసరిగా శిబిరానికి హాజరుకావాలని నిర్వాహకులు సూచిస్తున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ఈ శిబిరం యొక్క ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు.






# పేదలను దోచుకొని కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న కేంద్ర ప్రభుత్వం...

### పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని మోడీ దిష్టిబొమ్మ దగ్నం... సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పాలేరు డివిజన్ ఇంచార్జ్ బండి రమేష్ డిమాండ్

గాండీవం తెలుగు దినపత్రిక




కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ పై రూ. 50 పెంచి ప్రజలపై రూ .3700 కోట్ల భారం వేసిందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, పాలేరు డివిజన్ ఇంచార్జ్ బండి రమేష్ విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని యడవల్లి పద్మా రెడ్డి భవనం నుండి మండల కేంద్రం వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసనగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మోడీ ప్రభుత్వం వంట గ్యాస్ ధర పెంపుతో పాటు పెట్రోల్ ఉత్పత్తులపై ప్రత్యేక సర్ చార్జీల పేరుతో కోట్ల రూపాయలు వసూలు చేసి ఆ సొమ్మును కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెడుతుందన్నారు. మోడీ ప్రభుత్వం అవలంబించే ప్రజా వ్యతిరేక విధానం ప్రజలకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మోడీ సర్కార్ అధికారంలోకి రాకముందు రూ.380 ఉన్న సిలిండర్ ధర ప్రస్తుతం రూ .905 కు పెరిగిందని అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుతున్న పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుకుంటూ పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మత రావు మాట్లాడుతూ..నిత్యవసర సరుకు ధరలతో పాటు, గ్యాస్ ,పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్రంలో మోడీ వచ్చిన తర్వాత అడ్డగోలుగా రేట్లు పెంచుతూ ప్రజల కష్టాల్ని కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా దోచిపెడుతున్నాడని ఆయన విమర్శించారు. గ్యాస్ ధరల పెంపుతో సామాన్యులపై మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందాంగా ఉందని విమర్శించారు.మోడీ దిష్టిబొమ్మ దగ్ధం..పెంచిన గ్యాస్, పెట్రోల్ ఉత్పత్తుల ధరలను తగ్గించాలని నిరసిస్తూ.. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఎర్ర శ్రీకాంత్ ఆశయాలను ముందు తీసుకెళ్లాలి బండి రమేష్...సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ సిపిఎం జాతీయ మహాసభలు జరుగుతున్న ప్రాంగణంలో తమిళనాడు రాష్ట్రంలోని మదురైలో చనిపోవడం చాలా బాధాకరమని ఆయన లేని లోటు పార్టీకి తీరని నష్టం అని ఆయన లేకున్నా ఆయన ఆశలను ముందుకు తీసుకెళ్లటం మన తక్షణ కర్తవ్యం అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, పాలేరు డివిజన్ ఇంచార్జ్ బండి రమేష్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని ఎడవల్లి పద్మా రెడ్డి భవనంలో ఆయన సంతాప కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిపిఎం అత్యున్నత మహాసభ జాతీయ మహాసభల్లో ప్రతినిధిగా పాల్గొని ,మహాసభల్లో మృతి చాలా బాధాకరమని ఆయన లేని లోటు ముఖ్యంగా ఖమ్మం త్రీ టౌన్, ఖమ్మం పట్టణానికి తీరంలోటని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరం ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. చిన్నతనం నుండి సిపిఎం పార్టీ పట్ల అంకితభవంతో పనిచేసారని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సిఐటియు, పార్టీలో వివిధ హొదాలలో పనిచేసి సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులుగా క్రమశిక్షణతో ఎదిగిన నాయకుడని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో మనందరం పయనించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు శీలం గురుమూర్తి,యడవల్లి రమణారెడ్డి, బిక్కసాని గంగాధర్, కర్ణబాబు, తాళ్ళూరి వెంకటేశ్వరరావు మూడు గన్యా నాయక్, మండల కమిటీ సభ్యులు వెంగళరావు, జువ్వజి శీను, చీర్ల రాధాకృష్ణ, వెంకటయ్య, డాక్టర్ బాబురావు, చారి, వెంకన్న, వివిధ గ్రామశాఖ కార్యదర్శులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# ఏపీ బీజేపీ అధ్యక్షుడుగా విజయసాయిరెడ్డి....?

### సాయిరెడ్డికి బీజేపీ బిగ్ ఆఫర్..

అమరావతి గాండీవం పత్రిక ఏప్రిల్ 11

ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కూటమిలో కొనసాగుతూనే బీజేపీ వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటోంది. సొంతంగా బలం పెంచుకోవటం పైన ఫోకస్ చేసింది.ఏపీ కేంద్రంగా జాతీయ స్థాయి వరకు పదవుల ఖరారులో కొత్త ప్రణాళికలు అమలు చేస్తోంది. ఏపీలో ప్రస్తుతం నెలకున్న పరిస్థితులను తమకు అనుకూలంగా మలచుకోవాలని భావిస్తోంది. అందులో భాగంగా ఢిల్లీ కేంద్రంగా కీలక మంత్రాంగం సాగుతోంది. రాజకీయాల నుంచి నిష్క్రమిస్తున్నట్లుగా ప్రకటించిన సాయిరెడ్డికి బీజేపీ నుంచి బిగ్ ఆఫర్ వచ్చినట్లు సమాచారం. ఈ వ్యవహారం ఇప్పుడు కూటమిలో ఆసక్తికర చర్చగా మారింది.

**బీజేపీ కొత్త వ్యూహం**

ఏపీలో బీజేపీ వ్యూహాత్మక ఎత్తుగడలు వేస్తోంది. జాతీయ అధ్యక్షుడు.. ఏపీ బీజేపీ అధ్యక్ష నియామక ప్రక్రియలో భాగంగా కొత్త నిర్ణయాల దిశగా కసరత్తు చేస్తోంది. కూటమిలో కొనసాగుతూనే సొంతంగా తమ బలం పెంచుకోవటమే లక్ష్యంగా కార్యాచరణకు తుది రూపు ఇస్తోంది. వైసీపీలో ముఖ్య నేతగా వ్యవహరించిన మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి రాజకీయాలకు గుడ్ బై చెప్పారు. తాను ఏ పార్టీలో నూ చేరటం లేదని... వ్యవసాయం చేసుకుంటానని ప్రకటించారు. జగన్ కోటరీ అంటూ వైసీపీ ముఖ్య నేతలను టార్గెట్ చేసారు. జగన్ హయాంలో అక్రమాలు జరిగాయనే ఆరోపణల వేళ.. మద్యం, కాకినాడ పోర్టులో పార్టీలోని ముఖ్యుల పేర్లను ప్రస్తావిస్తూ కీలక వ్యాఖ్యలు చేసారు. కాగా, రాజ్యసభ సభ్యత్వానికి సాయిరెడ్డి రాజీనామా చేసారు.

**సాయిరెడ్డి నిర్ణయం మార్పు..!**

వైసీపీకి రాజీనామా చేసే సమయంలోనే సాయిరెడ్డి బీజేపీ నేతలతో టచ్ లోకి వెళ్లారనే ప్రచారం సాగింది. కాగా, సాయిరెడ్డి తాన ఏ పార్టీలో చేరటం లేదని తేల్చి చెప్పారు. ఇప్పుడు ఢిల్లీ కేంద్రంగా సాయిరెడ్డి బీజేపీ లోకి ఎంట్రీ ఇవ్వటానికి రంగం సిద్దమైనట్లు పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. బీజేపీ నేతల్లోనే ఈ చర్చ మొదలైంది. ఏపీలో సాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానం తిరిగి బీజేపీ నుంచి సాయిరెడ్డికే కేటాయించనున్నట్లు చెబుతున్నారు. సాయిరెడ్డి రాజీనామా చేసిన స్థానం బీజేపీకి దక్కేలా ఇప్పటికే కూటమిలో



నిర్ణయం జరిగింది. వైసీపీ ఎంపీ ఆర్ క్రిష్ణయ్య రాజీనామా చేసి తిరిగి బీజేపీ నుంచి ఎన్నికైన విధంగానే సాయిరెడ్డి విషయంలో జరగనుందని ఢిల్లీలోని బీజేపీ నేతల సమాచారం. అయితే, సాయిరెడ్డి కూటమి పార్టీల్లో చేరిక పైన టీడీపీ నుంచి అభ్యంతరం వ్యక్తం అవుతున్నట్లు చెబుతున్నారు.తిరిగి రాజ్యసభకు సాయిరెడ్డి వైసీపీ వీడిన సమయంలోనే బీజేపీలో చేరుతారనే ప్రచారం సాగింది. అయితే, కూటమి లో కీలక భాగస్వామిగా ఉన్న చంద్రబాబు ఆయన రాక పైన అభ్యంతరం వ్యక్తం చేసినట్లు పార్టీ నేతల సమాచారం. వైసీపీలో నెంబర్ టూగా..తమ ను ఇబ్బంది పెట్టిన సాయిరెడ్డికి అవకాశం ఇవ్వ ద్దని సూచించినట్లు అప్పట్లోనే బీజేపీ నేతలు అంతర్గత చర్చల్లో చెప్పుకొచ్చారు. దీంతో, కొంత కాలం ఆగి నిర్ణయం తీసుకునే విధంగా సాయిరెడ్డి ముందుగా రాజీనామా చేసినట్లు తెలుస్తోంది. కాగా, ఇప్పుడు రాజ్యసభ సీటు భర్తీకి నోటిఫికేషన్ విడుదలకు రంగం సిద్దమైంది. ఈ సమయంలో బీజేపీ తిరిగి సాయిరెడ్డికే అవకాశం ఇవ్వనుందని భావిస్తున్నారు. అయితే.. సాయిరెడ్డి బీజేపీలో చేరటం ద్వారా ఏపీలో భవిష్యత్ రాజకీయాల పైన ఆ పార్టీ నేతలు స్పష్టమైన వ్యూహంతో ఉన్నట్లు కనిపిస్తోంది. మరి.. సాయిరెడ్డి బీజేపీ నుంచి రాజ్యసభకు వెళ్తారా.. లేక, రాజకీయాలకు దూరంగానే ఉంటారా అనేది ఇప్పుడు స్పష్టత రావాల్సి ఉంది.

# మహాత్మ జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన

ధర్మపురి ప్రతినిధి ఎప్రిల్ 10 (గాండీవం)

ధర్మారం మండలం ఖిలవనపర్తి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని దర్శించుకుని నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో శుక్రవారం రోజున పాల్గొనీ నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ చైర్మన్ మరియు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ . పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్ ముందుగా మహాత్మ జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఖిలవనపర్తి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొనందుకు చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఆలయ కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామనీ,ధర్మారం మండలంలో నన్ను ఎప్పుడూ ఒక బయటి వ్యక్తిలాగా చూడలేదని,ఒక కుటుంబ సభ్యుడుగానే చూసారని,ఒక జడ్పీటీసీ గా ఇక్కడి నుండి గెలిపించి,జడ్పీ చైర్మన్ గా,ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ గా పని చేసి ఈ రోజు ఒక ఎమ్మెల్యేగా ప్రభుత్వ విప్ గా మీ ముందు ఉండటం జరిగిందని,కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి నాయకులు, కార్యకర్తలు ఎంతో కష్టపడి బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఎన్ని ప్రలోభాలకు గురి చేసిన పోలీసులతో బెదిరించిన,డబ్బు ఆశ చూపించిన ఎక్కడ లొంగకుండా కాంగ్రెస్ పార్టీనీ గెలిపించి అధికారంలోకి తీసుకురావడం జరిగిందని,పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని,పార్టీ కొరకు




కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని,తాను గెలిచిన ఓడిన ఎల్లప్పుడూ ప్రజల మధ్యనే ఉన్నానని, ఖిలవనపర్తి ఆలయ అభివృద్ధి విషయంలో ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న ప్రభుత్వం తరపున అందిస్తామని,ధర్మారం మండల అభివృద్ధి నా శాయశక్తుల కృషి చేస్తానని,ఆలయ అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

published from SANGAREDDY and printed at SMILYS ONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX RANGAREDDY Editor: AT Rajarao,arimishettiatrajarao640@gmail.com ,9948462690